# టైమ్స్ ఆఫ్ వార్త

తెలుగు దినపత్రిక

ఎడిటర్ : మంజులా దాసు

తెలంగాణ ఆదివారం, 23 - ఫిబ్రవరి - 2025 సంపుటి : 16 సంచిక : 204 పేజీలు 08 వెల : 6/-




## కుంభమేళాలో 60 కోట్ల మంది పుణ్యస్నానం

**యుపి ప్రభుత్వం**

మహాకుంభమేళా సందర్భంగా త్రివేణి సంగంలో 60 కోట్ల మంది భక్తులు పుణ్యస్నానం ఆచరించారని ఉత్తర్‌ప్రదేశ్ ప్రభుత్వం శనివారం వెల్లడించింది. మహాకుంభమేళా జనవరి 13 మొదలయింది. ఫిబ్రవరి 26న మహాశివరాత్రి సందర్భంగా ముగియనున్నది. ఇండియాలోని 110 కోట్ల సనాతన ధర్మం ఆచరించే వారిలో సగం మంది ఇప్పటికే గంగా,యమునా, సరస్వతి నదులు కలిసే త్రివేణి సంగమం వద్ద పుణ్యస్నానం ఆచరించారు. ప్రపంచ జనాభాను సమీక్షించే ప్యూ రీసెర్చ్ ప్రకారం భారత దేశ జనాభా 143 కోట్లు(1.43 బిలియన్). వారిలో 110 కోట్ల (1.10 బిలియన్) మంది సనాతన ధర్మాన్ని ఆచరించే జనం ఉన్నారు. అంటే మహాకుంభమేళాలో ఈపాటికే 55 శాతం మంది సనాతనులు నదీ పుణ్య స్నానం ఆచరించారు. సీతా దేవి(జానకి అమ్మవారు) జన్మస్థలం అయిన నేపాల్ నుంచి 50 లక్షల మంది కంటే ఎక్కువ మంది పుణ్యస్నానం ఆచరించారని ఉత్తర్‌ప్రదేశ్ ప్రభుత్వం తన ప్రకటనలో పేర్కొంది. ఫిబ్రవరి 18 నాటికే 55 కోట్ల మంది భారతీయులు సంగంలో స్నానం ఆచరించారు. రానున్న మహాశివరాత్రి స్నానానికి ఈ సంఖ్య 65 కోట్లు(650 మిలియన్) దాటుతుందని యుపి ప్రభుత్వం అంచనా వేస్తోంది. ఇప్పటికే మౌని అమావాస్య, మకర సంక్రాంతి, బసంత్ పంచమి సందర్భంగా కోట్లాది మంది పుణ్యస్నానం ఆచరించారన్నది గమనార్హం.

# కుప్పకూలిన టన్నెల్

**కూలిన ఎస్‌ఎల్‌బీసీ సొరంగం.. చిక్కుకుపోయిన 8 మంది కార్మికులు, ఉద్యోగులు**

- టీబీఎం తవ్వకం జరుపుతుండగా కూలిన పైకప్పు
- ప్రాణాలతో బయటపడ్డ 46 మంది సిబ్బంది
- నాగర్‌కర్నూల్ జిల్లా దోమలపెంట సమీపంలో టన్నెల్ ఇన్‌లెట్ వైపు 14వ కిలోమీటర్ వద్ద ఘటన
- సహాయక చర్యలు ప్రారంభం.. టన్నెల్‌లోకి ఆక్సిజన్
- చిక్కుకున్న వారిని కాపాడాలని సీఎం రేవంత్ ఆదేశం
- సంఘటనా స్థలానికి మంత్రులు ఉత్తమ్, జూపల్లి



**టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :**

శ్రీశైలం ఎడమగట్టు కాలువ (ఎస్‌ఎల్‌బీసీ) టన్నెల్‌లో భారీ ప్రమాదం సంభవించింది. టన్నెల్ బోరింగ్ మెషిన్ (టీబీఎం)తో సొరంగం తవ్వుతుండగా.. పైకప్పు కూలింది. శ్రీశైలం నుంచి మన్నెవారిపల్లి వైపు నీటిని తరలించే ఇన్ లెట్ భాగం నాగర్‌కర్నూల్ జిల్లా దోమలపెంట సమీపంలో శనివారం ఉదయం 8.30 గంటల సమయంలో ఈ ప్రమాదం చోటుచేసుకుంది. టన్నెల్‌లో రాళ్లు, మట్టి పడటంతోపాటు పెచ్చులు ఊడిపడ్డాయి. దీంతో టన్నెల్‌లో పనిచేసేందుకు వెళ్లిన కార్మికులు, ఉద్యోగుల్లో 8 మంది అందులో చిక్కుకుపోయారు. 46 మంది ప్రాణాలతో బయటపడ్డారు. టన్నెల్‌లో 8 మీటర్ల మేర నీరు చేరడం, 124 మీటర్ల దూరం వరకు పెచ్చులూడి పడటంతో తక్షణ సహాయక చర్యలు చేపట్టలేని పరిస్థితి నెలకొంది. విషయం తెలుసుకున్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధికారులతో అత్యవసరంగా మాట్లాడారు. నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డిని ఆరా తీసి.. వెంటనే సంఘటనా స్థలానికి వెళ్లాల్సిందిగా ఆదేశించారు. టన్నెల్‌లో చిక్కుకున్న వారిని కాపాడేందుకు అవసరమైన సహాయక చర్యలు వేగవంతం చేయాలన్నారు. ప్రమాదంలో గాయపడ్డ వారందరికీ మెరుగైన వైద్య సాయం అందించాలని అధికారులను ఆదేశించారు. బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. సీఎం ఆదేశాలతో ఇరిగేషన్ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి హెలికాప్టర్‌లో హుటాహుటిన దోమలపెంటకు చేరుకున్నారు. ఆయనతోపాటు జిల్లా మంత్రి జూపల్లి కృష్ణారావు, నీటి పారుదల శాఖ సలహాదారు ఆదిత్యనాథ్‌దాస్, ఫైర్ సేఫ్టీ డీజీలు దోమలపెంటకు చేరుకొని పరిస్థితిని సమీక్షించారు. తక్షణ సహాయక చర్యల గురించి సమీక్ష నిర్వహించారు. చిక్కుకుపోయిన వారిని కాపాడేందుకు రెస్క్యూ టీంలను రంగంలోకి దించారు. ఎస్డీఆర్ఎఫ్, ఎన్డీఆర్ఎఫ్ బృందాలు కూడా ప్రమాద స్థలికి చేరుకున్నాయి. జిల్లా కలెక్టర్, ఎస్పీతో పాటు అధికారులు అక్కడే ఉండి సహాయక చర్యలను పర్యవేక్షిస్తున్నారు. టన్నెల్‌లో చిక్కుకున్న వారికి అవసరమైన ఆక్సిజన్‌తోపాటు ఆహారం పంపించే ఏర్పాట్లు చేస్తున్నారు. ప్రమాదంపై ప్రధానమంత్రి నరేంద్రమోదీ.. సీఎం రేవంత్‌రెడ్డికి ఫోన్ చేసి ఆరా తీశారు. సహాయక చర్యల కోసం ఎన్డీఆర్ఎఫ్ బృందాన్ని పంపిస్తామని సీఎంకు చెప్పారు. పూర్తిస్థాయి సహకారం అందించేందుకు కేంద్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని ప్రధాని హామీ ఇచ్చినట్లు సీఎం కార్యాలయం తెలిపింది. నాలుగు రోజుల క్రితమే తిరిగి ప్రారంభమయ్యాయి. రోజూ రెండు

మిగతా 8లో..



## కులగణనలో తప్పుంటే చూపించండి

- విపక్షనేతలకు సిఎం రేవంత్‌రెడ్డి సవాల్
- తప్పుడు ప్రచారం చేయొద్దు
- కులగణనను నిర్వీర్యం చేసేందుకు బిఆర్ఎస్, బిజెపి కుట్రలు
- కెసిఆర్, కెటిఆర్, హరీశ్‌లు జనాభా లెక్కల్లోనే లేరు
- కులగణనను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలి
- కులాల వారీగా సమావేశాలు నిర్వహించాలి
- మార్చి 10లోగా తీర్మానాలు చేయాలి
- కులగణనపై అనుమానాల నివృత్తి సమావేశంలో సిఎం

**టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :**

కులగణన ప్రక్రియ ను నిర్వీర్యం చేసేలా బిఆర్ఎస్, బిజెపి పార్టీలు కుట్ర పన్నాయని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆరోపించా రు. రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన కులగణన సర్వే ప్రక్రియను ప్రతిపక్షాలు తప్పుపట్టడం ద్వారా మొ త్తం ఈ వ్యవస్థను కుప్పకూల్చాలన్న కుట్ర జరుగుతోందని ఆయన మండిపడ్డారు. దేశంలో జనగణన చేయాల్సి వస్తే బిజెపిలో ఆధిపత్యం వహిస్తున్న ఒక టి, రెండు పెద్ద సామాజిక వర్గాలకు ఇది తీవ్ర వి ఘాతం కలుగుతుందని, కాంగ్రెస్ చేసిన కులగణన సర్వేను బిజెపి తప్పుపట్టి ఈ లెక్కలే లేకుండా చేయాలని చూస్తోందని సిఎం ఆరోపించారు. బిసి జనాభాపై అభ్యంతరాలపై బిజెపికి చిత్తశుద్ధి ఉంటే జనగణనలో కులగణన చేయాలని అప్పుడు తాము చేసిన లెక్కలు తప్పొ ఒప్పో

మిగతా 8లో..

## అంగన్వాడీ కేంద్రాల్లో 14,236 కొలువులు

- భర్తీకి గ్రీన్‌సిగ్నల్ ఇచ్చిన మంత్రి సీతక్క
- 6వేలు అంగన్వాడీ టీచర్లు, 7వేల హెల్పర్ పోస్టుల భర్తీకి
- గ్రీన్‌సిగ్నల్ కోడ్ ముగియగానే జిల్లాల వారీగా నోటిఫికేషన్లు



**టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :**

రాష్ట్ర మ హిళా శిశు సంక్షేమ శాఖలో కొలువుల జాతరకు ముహూర్తం ఖరారైంది. అంగన్వాడీ కేంద్రాల్లో మొత్తం 14,236 పోస్టులను భ ర్తీ చేసేందుకు మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క పచ్చ జెండా ఊపారు. మం త్రి సీతక్క శనివారం నాడు ఇందుకు సంబంధించిన ఫైల్‌పై సంతకం చేశారు. 6,399 అంగన్వాడీ టీచర్లు, 7,837 హెల్పర్ల పోస్టుల భర్తీకి మంత్రి ఆదేశాలు జారీ చేశారు. రాష్ట్రంలో కొన్ని జిల్లాల్లో ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ ఉన్నందున, కోడ్ ముగియగానే నోటిఫికేషన్ జారీ చేస్తామని మంత్రి వివరించారు. ఖాళీల వివరాలతో కూడిన నోటిఫికేషన్లను ఆయా జిలాల్ల కలెక్టర్లు జారీ చేస్తారని తెలిపారు. తెలంగాణలో ఈ స్థాయిలో అంగన్వాడీ టీచర్లు, హెల్పర్ల కొలువులను భర్తీ చేయడం తొలిసారి అని పేర్కొన్నారు. ఖాళీల భర్తీ ప్రక్రియతో మరింత పటిష్టంగా పనిచేయాలని సూచించారు.

# రేవంత్.. చర్చకు సిద్ధమా?

- కేంద్రం నిధులు, 6 గ్యారెంటీలు, అవినీతిపైనా మాట్లాడదాం :
- కేంద్ర మంత్రి సంజయ్

**టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :**

తెలంగాణకు కేంద్రం ఇచ్చిన నిధులు, రాష్ట్రంలో అభివృద్ధిపై సీఎం రేవంత్‌రెడ్డితో బహిరంగ చర్చకు సిద్ధమని కేంద్ర మంత్రి బండి సంజయ్ ప్రకటించారు. సీఎం సవాల్‌ను స్వీకరిస్తున్నామని.. తేదీ, సమయం నిర్ణయించాలని ప్రతి సవాల్ విసిరారు. ఆరు గ్యారెంటీలు, అవినీతి, అక్రమాలు, 15 శాతం కమీషన్ పైనా చర్చకు సిద్ధమన్నారు. శనివారం కరీంనగర్‌లో పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని బీజేపీ ప్రభారీలతో నిర్వహించిన సమావేశంలో సంజయ్ మాట్లాడారు. కాంగ్రెసతో లోపాయికారీ ఒప్పందం చేసుకున్నది బీఆర్ఎస్ వాళ్లేనని విమర్శించారు.



కాళేశ్వరం, ఫోన్ ట్యాపింగ్, కేటీఆర్ బావ మరిది ఫాంహౌసలో డ్రగ్స్ కేసు, కార్ రేసు స్కాంలో ఆధారాలున్నా.. కేటీఆర్‌ను ఎందుకు అరెస్టు చేయలేదని ప్రశ్నించారు. నిజమైన కేఆర్ బ్రదర్స్ కేటీఆర్, రేవంత్‌రెడ్డిలే అన్నారు. అవినీతి కేసుల్లో అరెస్ట్ కాకుండా కేసీఆర్ ఢిల్లీ కాంగ్రెస్ పెద్దలకు డబ్బులిచ్చి వస్తున్నాడని ఆరోపించా రు. కాంగ్రెసకు బీఆర్ఎస్ ఏటీఎంలా మారిందన్నారు. ఎస్ఎల్‌బీసీ సొరంగం దుర్ఘటన బాధితులకు సాయం అందించాలని, ఘటనపై పూర్తిస్థాయిలో విచారణ జరిపించాలన్నారు. కాంగ్రెసలో ఐదుగురు మంత్రులదే ఆధిపత్యం నడుస్తోందని.. 15శాతం కమీషన్లు ఇవ్వనిదే నిధులు విడుదల చేయ డంలేదని బండి సంజయ్ ఆరోపించారు. కాంగ్రెస్ ఎమ్మెల్యే లు సైతం ఇదే పరిస్థితి ఎదుర్కొంటున్నారన్నారు. కామారెడ్డి మునిసిపల్ పరిధిలోని లింగాపూర్‌లో పట్టభద్రుల ఆత్మీయ సమ్మేళనంలో సంజయ్‌మాట్లాడారు. బీజేపీ ఎమ్మె ల్సీ అభ్యర్థులు కొమురయ్య, అంజిరెడ్డిలను గెలిపిస్తే.. వారంలో కాం గ్రెస్ 6 గ్యారెంటీల అమలుకు యుద్ధం ప్రకటిస్తామన్నారు.

TIMES OF VARTHA (23-02-2025)MAD_times of varha main (13-2).qxd 2/23/2025 6:11 AM Page 2



## బ్లాక్ ఫంగస్ వ్యాధితో చితికిన బతుకులు

- అపన్న హస్తం కోసం ఎదురుచూపు
- మాజీ ఎంపీటీసీగా గ్రామంలో ఎంతో మంది ప్రజలకు సేవలు
- తోటి క్లాస్మేట్స్ పదివేల రూపాయలు ఆర్థిక సాయం

టైమ్స్ ఆఫ్ వార్త - సూర్యాపేట జిల్లా ప్రతినిధి (పోతరాజు వెంకన్న)



వెంపటి గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ తునికి ఉపేంద్ర శ్రీనివాస్‌కి బ్లాక్ ఫంగస్ అనే వ్యాధి రావడం వలన గత నెల రోజులుగా తీవ్ర ఇబ్బందుల్లో వారి కుటుంబం ఆర్థిక బాధలతో మానసికంగా కృంగి పోయిన కుటుంబం ఇంకా వ్యాధి నయం కాలేదు రోజు దాతల కోసం దీనంగా ఎదురుచూపులతో గడుపుతున్న కుటుంబం వారు ఎంపీటీసీగా ఉన్న కాలంలో అనేక మంది పేద ప్రజలకు సహాయ సహకారాలు అందించి పేదలను ఆదుకున్న ఆమె ఈరోజు దీనస్థితిలో ఉండడం అందరినీ కలచి వేసే సంఘటన అన్నా అంటే నేనున్నా అని చెప్పి సహాయం చేసే రాజకీయ నాయకులు ఎవరు పరామర్శించకపోవడం చాలా దారుణాతి దారుణమైన విషయం. ఆపన్న హస్తం కోసం ఎదురుచూస్తున్న క్రమంలో కుటుంబానికి అండగా నిలిచి పదివేల రూపాయల ఆర్థిక సహాయం అందించిన వారి క్లాస్మేట్స్ ను గ్రామ ప్రజలు అభినందించారు.

## జిల్లాకు చేరుకున్న ఎమ్మెల్సీ ఎన్నికల సామాగ్రి

### జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

మెదక్, నిజామాబాద్, ఆదిలాబాద్, కరీంనగర్ నియోజక వర్గాల ఉపాధ్యాయ, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణలో భాగంగా ఎన్నికల సంబంధిత సామాగ్రి జిల్లాకు చేరుకుందని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. శనివారం జిల్లాకు చేరుకున్న ఎన్నికల సామాగ్రిని జిల్లాలోని నస్పూర్లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో రక్షణ చర్యల మధ్య భద్రపరిచారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, ఉపాధ్యాయ, పట్టభద్రుల శాసనమండలి సభ్యుల ఎన్నికల నిర్వహణ కొరకు జిల్లాలో ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ క్రమంలో ఎన్నికల నిర్వహణలో భాగంగా ఛాలెంజ్ ఓట్ల పేపర్లు, ఫారాలు 7బి, 14, 14ఎ, 15, బ్యాలెట్ పేపర్ అకౌంట్ ఫారం -16, బ్యాలెట్ బ్యాక్సు, బ్యాలెట్ పేపర్లు, పోలింగ్ అధికారులు, పోలింగ్ ఏజెంట్లకు అందించే గుర్తింపు కార్డులు, బ్యాలెట్ పేపర్స్ కౌంటర్ ఫైల్స్, పేపర్ సీల్స్, మెటల్ సీల్స్, ఫర్నీచర్, ఇంకు బాటిళ్లు, సీలింగ్ వాక్స్, గన్నీ సంచులతో పాటు ఇతర ఎన్నికల సంబంధిత సామాగ్రి జిల్లాకు చేరుకుంటున్నారు. ఎన్నికల సంఘం ఆదేశాల మేంకు అధికారులు, సిబ్బందికి పంపిణీ చేసేందుకు అవసరమైన




చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతి లాల్, మంచిర్యాల, బెల్లంపల్లి రాజస్వ మండల అధికారులు శ్రీనివాస్ రావు, హరికృష్ణ, వివిధ మండలాల తహశీల్దార్లు, కలెక్టరేట్ పరిపాలన అధికారి రాజేశ్వర్, ఎన్నికల విభాగం పర్యవేక్షకులు కెవై ప్రసాద్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి వూట్కూరి నరేందర్ రెడ్డిని గెలిపించండి..

### పట్టభద్రులకు ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు ఫోన్

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

మెదక్-నిజామాబాద్-ఆదిలాబాద్- కరీంనగర్ జిల్లాల కాంగ్రెస్ పార్టీ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి "అల్ఫోర్స్" డా. వూట్కూరి నరేందర్ రెడ్డి కి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించమని జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు శనివారం రోజు నియోజ కవర్గంలోని పట్టభద్రులకు ఒక్కొక్కరికి వ్యక్తిగతంగా ఫోన్లు చేశారు. ఉన్నత విద్యావంతుడు, తమ విద్యా సంస్థలలో ఎందరో పేద విద్యార్థులకు ఉచిత విద్య అందిస్తున్న అల్ఫోర్స్ విద్యా సంస్థల చైర్మన్ డా. వూట్కూరి నరేందర్ రెడ్డి ని గెలిపిస్తే నిరుద్యోగుల, పట్టభద్రుల సమస్యలు శాసన మండలిలో వినిపించి పరిష్కరించే విధంగా కృషి చేస్తారని ఎమ్మెల్యే వివరిస్తున్నారు. అదేవిధంగా గత బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రశ్న పత్రాల లీకేజీలతో నిరుద్యోగుల జీవితాలతో చెలగాట మాడటం,ప్రశ్నించిన వారిని కేసులు పెట్టి వేధించడం, ఉస్మానియా యూనివర్సిటీలో ధర్నాలు చేస్తే ఉక్కుపాదంతో అణచివేసిన సంఘటనలు గురించి గుర్తు చేశారు. కాబట్టి ప్రభుత్వం ఏర్పడిన ఏడాదిలోనే వివిధ నోటిఫికేషన్స్ ద్వారా వేల ఉద్యోగాలు భర్తీ చేసి నిరుద్యోగుల జీవితాల్లో వెలుగులు నింపుతున్న ప్రజా ప్రభుత్వానికి అండగా నిలబడాలని విజ్ఞప్తి చేశారు.



### మౌలానా అబుల్ కలాం ఆజాద్ వర్ధంతి సందర్భంగా

## వృద్ధులకు దుప్పట్లు పంపిణీ



టైమ్స్ ఆఫ్ వార్త - సంస్థాన్ నారాయణపురం రిపోర్టర్ గజం శ్రవణ్

సంస్థాన్ నారాయణపురం భారతీయ రాజకీయవేత్త, రచయిత, భారత స్వాతంత్ర్య ఉద్యమ కార్యకర్త. భారత జాతీయ కాంగ్రెస్ సీనియర్ నాయకుడు, భారతదేశం స్వాతంత్ర్యం పొందిన తరువాత, ఆయన భారత ప్రభుత్వంలో మొదటి విద్యా మంత్రి మౌలానా భారత రత్న అబుల్ కలామ్ ఆజాద్ వర్ధంతి సందర్భంగా సంస్థాన్ నారాయణపురం మండలం కేంద్రంలో మునుగోడు నియోజకవర్గ మైనారిటీ నాయకులు ఎండి రహీం షరీఫ్ ఆధ్వర్యంలో అబుల్ కలామ్ ఆజాద్ కి ఘన నివాళులు అర్పించడం జరిగింది. అనంతరం వృద్ధులకు పండ్లు పంపిణీ చేసి దుప్పట్లు కప్పి ఘనంగా సన్మానం చేయడం జరిగింది. అనంతరం రహీమ్ షరీఫ్ మాట్లాడుతూ భారత దేశ స్వాతంత్ర్య కోసం పోరాటం చేసిన వారిలో ఆజాద్ ఒక్కరూ అని అన్నారు. ఆయన గొప్ప నాయకుడు అని అతి చిన్న వయసులోనే జాతీయ కాంగ్రెస్ పార్టీకి అధ్యక్షుడిగా ఎన్నికయ్యారని ఆయన తెలిపారు. భారత దేశంలో విద్యావ్యాప్తికి, అభివృద్ధికి, అబుల్ కలాం చేసిన సేవలు మరవలేము అని ఆజాద్ ఆలోచనలను సిద్ధాంతాలను స్ఫూర్తిగా తీసుకోవాలి అని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు షేక్ కైసర్,మహ్మద్ వాజీద్ ,మహిళలు వృద్ధులు తదితరులు పాల్గొన్నారు.

## ఆయకట్టును పరిశీలించిన మధిర సహాయ వ్యవసాయ సంచాలకులు



టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని

శనివారం సహాయ వ్యవసాయ సంచాలకులు మధిర ఎస్ విజయ్ చంద్ర ఎన్ఎస్పి ఆయకట్టు పరిధిలోని పంటలను పరిశీలించడం జరిగింది. అందులో భాగంగా నాగిలిగొండ ప్రొద్దుటూరు నేరడ మరియు తిమ్మినేనిపాలెం గ్రామంలో పర్యటించడం జరిగింది. ఇందులో రైతులకు ఎన్ఎస్పి వారబంది పద్ధతిలో ఇచ్చే షెడ్యూల్ ను మరియు ఆయకట్టు పరిధిలోని గల రైతులు అందరు కూడా ఎన్ఎస్పి వాటర్ ను సరిగా వినియోగించగలరని రైతులకు వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్పి ఏఈ సందీప్ గారు మండల వ్యవసాయ అధికారి ఎస్ మానస వ్యవసాయ విస్తరణ అధికారులు రాము, తేజ, రైతులు పాల్గొనడం జరిగింది.

## సిద్దాపూర్‌లో పట్టా భద్రుల ఎమ్మెల్సీ ప్రచారం

టైమ్స్ ఆఫ్ వార్త - గాంధారి



సిద్దాపూర్ గ్రామంలో పట్టా భద్రుల ఎమ్మెల్సీ ప్రచారంలో భాగంగా ఉమ్మడి ఆదిలాబాద్ నిజామాబాద్ కరీంనగర్ మెదక్ పట్టభద్రుల నియోజవర్గ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి ఆల్ ఫోర్స్ నరేందర్ రెడ్డి గారికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరుతూ సిద్దాపూర్ తాండ ఎమ్మెల్సీ ఓటర్లను జవహర్ సింగ్ సూచించారు. భాస్కర్ రెడ్డి వీరాభిమాని, ఎక్స్ జడ్పిటిసి కుమారుడు, సిద్దాపూర్ గ్రామ కాంగ్రెస్ నాయకుడు బర్త్తావల్ గోపాల్, గోకల్ దాస్తాండా కైలాస్, జగదీష్ ఎన్నికల ప్రచారంలో పాల్గొనడం జరిగింది.

## చిన్నారికి ఆశీర్వచనాలు

టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని



మండల పరిధిలోని నాగులవంచ గ్రామ పంచాయతీ లో పని చేస్తున్న కంభంపద్మ మనుమరాలు దిరిపురపు లక్ష్మి ప్రసన్న వివాహ మహోత్సవ సందర్భంగా జరిగిన ప్రధానం కార్యక్రమంలో పలువురు పాల్గొని ఆశీర్వచనాలు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు అంబటి శాంతయ్య, గ్రామ పెద్దలు ఆలస్యం బసవయ్య, తోటకూరి వెంకట నరసయ్య, ఆలస్యం రవి ,చింతకాని పోలీసు సిబ్బంది ,గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు మండేపూడి అప్పారావు, మాజీ మండల అధ్యక్షులు తాళ్లూరి వెంకటేశ్వర్లు, గ్రామపంచాయతీ సిబ్బంది తురక వెంకటేశ్వర్లు, మంద రాజ్కుమార్, కందిమల్ల బుచ్చిబాబు,పడిశాల గోపి, షేక్ భాషాసాహెబ్,భహాటం ఫణిరాజు,దేశబోయిన కొండలు, కంభం పద్మ,వోర్సు పుష్ప, యశోద,రాళ్ళబండి వెంకట నాగ సురేందర్ రాజు,ఫీల్డ్ అసిస్టెంట్ మురికీపూడి నాగరాజు తదితరులు ఆశీర్వచనాలు అందించిన వారిలో వున్నారు.

## రోడ్డు మరింత వెడల్పు పెంచాలి

### పనులను అడ్డగించిన కాలనీవాసులు

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

పట్టణంలోని 14 వ వార్డు సిఎస్ఎఫ్ చర్చి నుండి సిటీ కేబుల్ లైన్, అదేవిధంగా భగత్ సింగ్ నగర్ లో జరుగుతున్న సింగరేణి బిటి రోడ్డు నిర్మాణ పనులను ప్రజల సౌకర్యార్థం రోడ్డును మరింత వెడల్పుగా నిర్మించాలని కాలనీవాసులు కోరారు. శనివారం రోడ్డు నిర్మాణ పనులను కాలనీ వాసుల అడ్డగించి, రోడ్డును వెడల్పుగా వేయాలని కోరారు. ఈ సందర్భంగా కాలనీ వాసులు మాట్లాడుతూ రోడ్డు నిర్మాణ పనుల్లో నాణ్యత లోపం ఉందని ఆరోపించారు. గతంలో ఉన్న రోడ్డు పెద్దగా ఉండేదని, కానీ ప్రస్తుతం వేస్తున్న రోడ్డు తక్కువగా ఉండడం వల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఉందన్నారు. ఈ ప్రాంతంలో ఎక్కువగా వాహనాల రద్దీ ఉంటుందని, రోడ్డు చిన్నగా వేయడం వల్ల వాహనాలు ప్రమాదాలు జరిగే అవకాశం అధికమని తెలిపారు.

## పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎలక్షన్‌లో సరైన వ్యక్తిని ఎన్నుకోవాలని పిలుపు

### లాబానా సమాజ్ యూత్ ఉప అధ్యక్షుడు బామన్ జీవ జీవన్

టైమ్స్ ఆఫ్ వార్త - గాంధారి



వర్ని మండలం సిద్దాపూర్ గ్రామంలో నిర్వహించిన సమావేశంలో లాభానా సమాజ్ యూత్ ఉప అధ్యక్షుడు జీవ జీవన్ మాట్లాడుతూ ఈ నెల 27 న ఉమ్మడి నిజామాబాదు, ఆదిలాబాద్, మెదక్, కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలో సరైన వ్యక్తిని ఎన్నుకోవాలని ఆయన సూచించారు. మనం ఒక గ్రాడ్యుయేట్ గా డబ్బుకు, మద్యానికి బానిస కాకుండా రాజకీయ పార్టీలకు లొంగకుండా విద్య, ఉపాధి, నిరుద్యోగుల సమస్యలను తెలిసిన వ్యక్తికే మొదటి ప్రాధాన్యత ఓటు వేసి శాసన మండలికి పంపించాలని జీవన్ కోరారు.

## పదవ తరగతి విద్యార్థుల వీడ్కోలు

టైమ్స్ ఆఫ్ వార్త సూర్యాపేట జిల్లా ప్రతినిధి (పోతరాజు వెంకన్న)



తుంగతుర్తి మండల కేంద్రంలోని మైనారిటీ గురుకుల పాఠశాల నందు శనివారం రోజున 2024-25 పదవ తరగతి విద్యార్థులు వీడ్కోలు పార్టీ నిర్వహించారు ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ విద్యార్థులు నిరంతరం శ్రమించి మంచి ర్యాంకులు సాధించి పాఠశాలకు మంచి పేరు తేవాలని తల్లిదండ్రుల కోరికలను ఆశయాలను నెరవేర్చాలని పదవ తరగతి విద్యార్థులకు సూచించారు. వీడ్కోలు పార్టీ సందర్భంగా ముఖ్య అతిథులుగా పూర్వ ఉపాధ్యాయులు షేక్ జానీ, భూక్యా రమేష్ పాల్గొని మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని వారు అన్నారు. అనంతరం విద్యార్థులు డాన్సు మరియు పాటలతో అందరిని ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో స్కూల్ కోఆర్డినేటర్ హబీబు, కాలేజ్ కోఆర్డినేటర్ శ్రీనివాస్, స్కూల్ స్టాఫ్ భాస్కర్, ఉమేష్, జనార్ధన్, లక్ష్మణ్, వీరభద్ర, భాస్కర్, వెంకన్న, సిరాజున్నిసా, జబీన్ సుల్తానా , అశ్రత్ భాను,పి ఈ టీ మహేష్, వెంకన్న, తదితరులు పాల్గొని ఘనంగా నిర్వహించారు.

## గ్రామపంచాయతీ కార్యదర్శులు ఉపాధి హామీ సిబ్బందితో సమీక్ష

### పాల్గొన్న ఎంపీడీవో ఆర్ రమాదేవి

టైమ్స్ ఆఫ్ వార్త - బోనకల్



మండల కేంద్రంలోని శ్రీశక్తి భవనంలో శనివారం గ్రామ పంచాయతీ కార్యదర్శులకు,ఉపాధి హామీ సిబ్బందికి సమీక్షా సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఎంపీడీవో రురావత్ రమాదేవి ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నర్సరీల నిర్వహణ,ఈజిఎస్ పనుల నిర్వహణ ప్రాంతాల్లో కూలీలకు వాడ దెబ్బ తగలకుండా తగు సదుపాయములు కల్పించాలని ఆదేశించారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా తగు అవగాహనతో పాటు శానిటేషన్ పనులు నిర్వహించాలన్నారు,అనంతరం ఆర్డబ్ల్యూఎస్ డిఈఈ వై శ్రీనివాస్ మాట్లాడుతూ త్రాగునీటి ఎద్దడి రాకుండా వేసవిలో అన్ని గ్రామపంచాయతీల్లో ముందస్తు ప్రణాళికలు తయారు చేసుకోవాలని తెలిపారు. స్వచ్ఛమైన త్రాగు నీరు సరఫరా చేయుట కొరకు ప్రతి రోజూ క్లోరినేషన్ చేసిన నీటిని మాత్రమే ప్రజలకు అందించాలని



పంచాయతీ కార్యదర్శులకు, సిబ్బందికి సూచనలు తెలిపారు. ఈ సమావేశంలో మిషన్ భగీరథ ఎంపీఓ వెంకట సుబ్రహ్మణ్య శాస్త్రి, మిషన్ భగీరథ ఏఈఈ,ఏపీఓ బసవజు కృష్ణకుమారి, ఈసీ, టెక్నికల్ అసిస్టెంట్లు, కంప్యూటర్ ఆపరేటర్లు పాల్గొన్నారు.

since: 2007
# టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
ఆదివారం,
23-02-2025
3

# ఆపద మిత్ర వాలంటీర్లకు ముగిసిన మొదటి విడత శిక్షణ

### ముఖ్యఅతిథిగా హాజరై అభినందించిన అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ కలెక్టరేట్





విపత్తులు సంభవించిన సమయాల్లో తక్షణ సహాయక చర్యలు చేపట్టేందుకు వీలుగా ఆపద మిత్ర వాలంటీర్లకు అందిస్తున్న మొదటి విడత శిక్షణ శనివారం ముగిసింది. 300 మంది వాలంటీర్లను మూడు బ్యాచ్ లుగా విభజించి 19 రోజుల పాటు వివిధ శాఖల నిపుణులు, స్వచ్ఛంధ సంస్థల ద్వారా ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు వాటిని ఎలా ఎదుర్కోవాలనే అంశాలపై ప్రయోగాత్మక శిక్షణ అందించారు. మూడు బ్యాచ్ ల వాలంటీర్లు మొదటి దఫా శిక్షణ పూర్తి చేసుకున్న సందర్భంగా జిల్లా కేంద్రంలోని న్యాక్ భవనంలో ఏర్పాటు చేసిన ముగింపు కార్యక్రమానికి అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్ ముఖ్య అతిథిగా విచ్చేసి వాలంటీర్లను అభినందించారు. మరో రెండు దఫాలుగా వీరికి శిక్షణ అందించి, సుశిక్షితులైన సైనికుల వలే తర్ఫీదు ఇవ్వడం జరుగుతుందన్నారు. తొలి విడత శిక్షణ విజయవంతంగా పూర్తి చేసుకున్న ఆపదమిత్ర వాలంటీర్లకు త్వరలోనే గుర్తింపు కార్డు, సర్టిఫికెట్లను అందజేస్తామని అన్నారు. మిగితా రెండు దఫాల శిక్షణ కూడా పూర్తి చేసుకున్న వారికి ఐదు లక్షల ప్రమాద బీమా సదుపాయాన్ని వర్తింపజేస్తారని, సుమారు 10వేల రూపాయల విలువ చేసే విపత్తు నివారణ సహాయ ఉపకరణాలతో కూడిన కిట్ అందజేస్తారని తెలిపారు. విపత్తులు సంభవించిన సమయాల్లో ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి, ఆస్తి, ప్రాణ నష్టాన్ని ఎలా నివారించాలి, అత్యవసర సమయాలలో ప్రాథమిక చికిత్స పద్ధతులు, సీ.పీ.ఆర్ చేసే విధానం, తదితర అంశాలపై ఎన్డీఆర్ఎఫ్ సిబ్బందితో పాటు ఆయా శాఖల ఆధ్వర్యంలో విజయవంతంగా మొదటి దఫా శిక్షణ పూర్తి చేయడం జరిగిందన్నారు. శిక్షణ పూర్తి చేసుకున్న వాలంటీర్లు నేర్చుకున్న అంశాలను గుర్తుంచుకుని, విపత్తులు వాటిల్లిన సమయాల్లో సమర్ధవంతంగా సేవలు అందించాలని సూచించారు. కాగా, ఆపదమిత్ర వాలంటీర్ల శిక్షణ కార్యక్రమానికి సహకరించిన న్యాక్ అధికారులకు, శిక్షణ ఇచ్చిన సిబ్బందికి, ఏర్పాట్లు పర్యవేక్షించిన కలెక్టరేట్ సిబ్బందికి, తోడ్పాటును అందించిన అధికారులకు జిల్లా యంత్రాంగం తరపున అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్ ధన్యవాదాలు తెలియజేశారు. అనంతరం ముఖ్యఅతిథిగా హాజరైన అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్ ను శాలువాతో సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ విపత్తుల విభాగం పర్యవేక్షకులు శ్రీనివాస్ రావు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## చైతన్య ఒకేషనల్ కళాశాల వార్షికోత్సవం..

టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్




బోధన్ పట్టణంలోని చైతన్య ఒకేషనల్ జూనియర్ కళాశాల వార్షికోత్సవ వేడుకలు విద్యార్థిని విద్యార్థులు పట్టణ శివారులోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బోధన్ జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి ఆర్ఎంఓ రహీం, నర్సింగ్ సూపర్డెంట్ శోభ పాల్గొని మొదట జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. విద్యార్థులు అనుకున్న లక్ష్యాన్ని సాధించే విధంగా ముందుకు సాగాలన్నారు. లక్ష్యం సాధించేవరకు ఎంత కష్టాన్నైనా భరించి సాధించాలన్నారు. అలా అనుకున్నది సాధించినప్పుడే తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు మంచి పేరును తీసుకువచ్చిన వారవుతారన్నారు. అనంతరం ప్రారంభమైన సాంస్కృతిక కార్యక్రమాలలో విద్యార్థిని విద్యార్థులు ఆటపాటలతో పాటు నృత్యాలు చేసి ప్రతి ఒక్కరిని ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ గోదావరి, చైర్మన్ కిషన్, ఉపాధ్యాయునిలు రేఖ, అపర్ణ, ప్రియాంక ,నవీన్ కళాశాల అధ్యాపక బృందం, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## బాన్సువాడలో ఘనంగా శ్రీ నల్ల పోచమ్మ విగ్రహ ప్రాణ ప్రతిష్ట మహొత్సవ వేడుకలు..

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



బాన్సువాడ కేంద్రంలోని బేతాళ స్వామి కాలనీలో బేతాళ స్వామి ఆలయ పరిధిలో శ్రీ శ్రీ శ్రీ నల్ల పోచమ్మ విగ్రహ ప్రాణ ప్రతిష్ట మహొత్సవము వైభవంగా ప్రారంభమైనది. మూడు రోజులపాటు జరిగే కార్యక్రమంలో భాగంగా మొదటి రోజు పుణ్య వచనం, గణపతి హొమం, పట్టణ ప్రధాన పూజారి జపాల చంద్రశేఖర్ ఆధ్వర్యంలో ఆగస్టు శాస్త్రినేతృత్వంలో ప్రారంభించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం జరిగింది. రెండవ రోజు ఉదయం చండీహొమంతో పాటుసాయంత్రం కుమార్చన కార్యక్రమంలో కాలనీ మరియు పట్టణ మహిళ ఆడపడుచులు పెద్ద సంఖ్యలో పాల్గొని అంగరంగ వైభవముగా నిర్వహించడం జరిగింది. చివరి రోజైనా రేపు 23 ఫిబ్రవరి తేదీన ఉదయం అమ్మవారి విగ్రహ ప్రాణ ప్రతిష్ట కార్యక్రమం జరగనుంది. ఇట్టి కార్యక్రమానికి శ్రీ జగద్గురు శంకరాచార్య శ్రీ హంపి విరూపాక్ష విద్యారణ మహ సంస్థాన పీఠాధిపతి శ్రీ విద్యారణ్య భారతి స్వామీజీ విచ్చేయనున్నారు . ఇట్టి అద్భుత మహత్తర పుణ్య కార్యక్రమానికి సకల గ్రామభర్తజనమహాశయులు విచ్చేసి అమ్మవారి అనుగ్రహం పొందగలరని. బేతాళ స్వామి కాలనీ అభివృద్ధి కమిటీ గౌరవ అధ్యక్షులు శ్రీ హన్మంత్ రావ్ పటేల్ తెలియజేశారు. కమిటీ సభ్యులు బస్వరాజ్ అప్ప, తోపాటు గ్రామ పెద్దలు, కమిటీ నిర్వాహకులు, భక్తులు, హిందూ బంధువులు, మాతాస్వాములు, తదితరులు, పాల్గొన్నారు.

## బాన్సువాడలో ఘనంగా శ్రీ కనక దుర్గాదేవి ఆలయం ప్రథమ వార్షికోత్సవ వేడుకలు..

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



బాన్సువాడ రెవెన్యూ డివిజన్ కేంద్రంలోని సంగమేశ్వర్ కాలనీలో గల శ్రీ కనక దుర్గాదేవి ఆలయం మొదటి వార్షికోత్సవ వేడుకలను ఆలయ ధర్మకర్త పోచారం ప్రేమల శంభు రెడ్డి దంపతుల ఆధ్వర్యంలో ఆలయ కమిటీ ప్రతినిధుల పర్యవేక్షణలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. అమ్మవారికి పంచామృత అభిషేక లతో పూజలు చేసి, అందంగా ముస్తాబు చేసి ,ధూప ,దీప, నైవేద్యాలు సమర్పించి, హారతులు ఇచ్చారు. అనంతరం సామూహిక కుంకుమార్చన మహొత్సవం చేపట్టారు. ఈ సందర్భంగా పల్లకి సేవా నిర్వహించారు. మధ్యాహ్నం భక్తులకు ఆలయ ధర్మకర్త పోచారం ప్రేమాలు శంబురెడ్డి ఆర్థిక సౌజన్యంతో ఏర్పాటుచేసిన అన్న ప్రసాద వితరణ మహొత్సవంలో భక్తులు పెద్ద సంఖ్యలో భాగస్వాములయ్యారు. భక్తి గీతాలతో, అమ్మవారి నామస్మరణతో ఆలయ ప్రాంగణం మారుమోగింది. ఆలయంలో అర్చకులు కాశీ సంతోష్ శర్మ, విజయ్ పంతులు, మఠం సంగమేశ్వరప్ప ,మఠం సంతోష్ అప్పల, మం త్రో చరణాల నడుమ పూజలు జరిగాయి. రాత్రికి భజన, అల్పాహారం చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఏడవ వార్డ్ కౌన్సిలర్ ఉప్పరి గారి సరిత నర్సు గౌం డ, శ్రీ కనకదుర్గ దేవి ఆలయ కమిటీ గౌరవ అధ్యక్షుడు మామిళ్ల రాజు, కార్య నిర్వాహక కమిటీ అధ్యక్షుడు అంబిలిపూర్ రాజు, కోశాధికారి బత్తిని విట్టల్ ,ఉపాధ్యక్షులు మంద గొల్ల బాగన్న, సింగీతం విజయ్ కుమార్, మగిడి రాఘవేంద్ర ,ఇందూరి పెయింటర్ శ్రీనివాస్ ,ప్రతినిధులు దా వు గారి విట్టల్ ,గైని డ్రైవర్ మొగలయ్య, గుండా గంగాధర్, పుట్టి సాయిలు, కట్టాలా రాజా గౌడ్ ,బోడ భాస్కర్ గుప్తా, ఆర్టీసీ లక్ష్మణ్, జండోల వెంకట్, తోపాటు సరస్వతి ఆలయం మహిళా ప్రతినిధులు, వారితోపాటు డాక్టర్ కోత్వాల్ తుకారం, ఉప్పరి లింగం, యూత్ ప్రతినిధులు కట్టాల సంపత్ గౌడ్, పుట్టి హర్షవర్ధన్, దుర్గాప్రసాద్, ప్రణీత్ గౌడ్ ,రాకేష్ ,లోకేష్, ముక్తావర్ కిషోర్ గుప్తా, తోపాటు మహిళా కమిటీ ప్రతినిధులు, కాలనీవాసులు, అమ్మవారి భక్తులు, తదితరులు, పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో బాన్సువాడ వాసి మృతి

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



రోడ్డు ప్రమాదంలో బాన్సువాడ వాసి మృతిచెందారు. స్థానికుల కథనం ప్రకారం బాన్సువాడ మండలం వినాయక్ నగర్ కాలనీకి చెందిన నక్క సందీప్( 33) హైదరాబాదులో జూనియర్ అసిస్టెంట్ గా పని చేస్తూ మల్కాజ్గిరిలో నివాసం ఉంటున్నారు. శుక్రవారం రాత్రి విధులు నిర్వహించుకొని ఇంటికి వెళ్లే క్రమంలో బైక్ అదుపుతప్పి ఒకసారిగా డివైడర్ను ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో సందీప్ అక్కడికక్కడే మృతి చెందారు. అతనికి భార్య ,ఇద్దరు పిల్లలు ఉన్నారు.

# సాధారణ వ్యక్తులతో వ్యాపారవేత్తల పోటీ

- సమాజ సేవను గుర్తించి ప్రాధాన్యత ఇవ్వండి
- పట్టభద్రులు ఎమ్మెల్సీగా స్వతంత్ర అభ్యర్థి, సంఘసంస్కర్తగా గెలిపించాలి
- విలేకరుల సమావేశంలో పట్టభద్రుల ఎమ్మెల్సీ స్వతంత్ర అభ్యర్థి యాదగిరి శేఖర్ రావు

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ




ప్రస్తుతం ఎమ్మెల్సీ ఎన్నికల్లో సాధారణ వ్యక్తులతో వ్యాపారవేత్తలు పోటీలో ఉన్నారని, సంఘసంస్కర్తగా సమాజ సేవను గుర్తించండని స్వతంత్ర అభ్యర్థిగా పట్టభద్రులు ఎమ్మెల్సీగా పోటీలో ఉన్న తనను ఎమ్మెల్సీ ఎన్నికలలో గెలిపించాలని పట్టభద్రుల ఎమ్మెల్సీ స్వతంత్ర అభ్యర్థి యాదగిరి శేఖర్ రావు కోరారు. ఈ సందర్భంగా నిజామాబాద్ ట్రస్మా కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ అభ్యర్థి యాదగిరి శేఖర్ రావు మాట్లాడుతూ.. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రంలో సుదీర్ఘకాలంగా ట్రస్మా సంఘంలో తన వంతు విధులు నిర్వహించి ప్రైవేట్ పాఠశాలలను పనిచేస్తున్న ఉపాధ్యాయిని ఉపాధ్యాయుల అన్ని సమస్యలను పరిష్కరించామన్నారు. విపత్కర పరిస్థితులలో ఉన్న ప్రైవేట్ విద్యారంగంలోని ఉపాధ్యాయిని ఉపాధ్యాయులకు ఆపత్కార భృతి మూడు నెలలు రాష్ట్ర మొత్తంలో రెండున్నర లక్షల ఉపాధ్యాయులకు రూ.2000లు, 25 కిలోల బియ్యాన్ని అందజేశామన్నారు. మానవీయ విలువలను పెంపొందించడానికి స్థాపించిన ప్రజ్ఞా సంస్థకు రాష్ట్ర అధ్యక్షునిగా పనిచేశానని ప్రజ్ఞా వికాస్, ఇతర సంస్థలతో కలిపి పట్టభద్రుల వృత్తి నైపుణ్య శిక్షణ తరగతులను, ఉపాధ్యాయులకు శిక్షణ తరగతులను రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించానని వివరించారు. అదేవిధంగా సేవా కార్యక్రమంలో భాగంగా 2000 మంది విద్యార్థులకు జూనియర్ కాలేజీ డిగ్రీ కాలేజీలలో ఫీజులలో రాయితీ, ఉచితంగా అడ్మిషన్లను ఇప్పించానన్నారు. కలమడుగు పాఠశాలను దత్తత తీసుకొని గత పది సంవత్సరాలుగా ప్రతి విద్యార్థినికి ఉచితంగా పుస్తకాలు అందించానని, అదే విధంగా పాఠశాలకు త్రాగునీటి సదుపాయం కోసం ఆర్వో ప్లాంట్లను ఇప్పించానని, 3000 మందికి పైగా విద్యార్థులకు ప్రైవేట్ రంగాలలో ఉద్యోగాలను గుర్తించడం జరిగిందన్నారు. విద్య హక్కు చట్టం ప్రకారం 25% పేద విద్యార్థులకు ఉచిత విద్య కొరకు ప్రభుత్వం ద్వారా రియంబర్స్మెంట్ వచ్చేలా కృషి చేస్తానని, మోడల్ స్కూల్ టీచర్స్కి 010 ద్వారా వేతనాలు అందజేసి కారుణ్య నియామకాలు చేపట్టేలా కృషి చేస్తానన్నారు. గురుకుల టీచర్స్ కి మినిమం టైం స్కేల్ వర్తింపజేస్తూ, 12 నెలల వేతనంతో కూడిన ఉద్యోగ భద్రత కల్పించేలా కృషి, ప్రైవేటు ఉపాధ్యాయులకు కనీస వేతన చట్టం, ఉద్యోగ భద్రత కల్పించి వారికి సంరక్షణ చట్టం తీసుకురావడానికి కృషి, కేజీబీ ఉపాధ్యాయులకు ఎస్ ఎస్ ఏ ఉద్యోగులకు మినిమం టైమ్ స్కేల్ వర్తింపజేస్తూ సర్వీస్, రెగ్యులరైజ్ చేసేలా కృషి చేస్తానని తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగులకు పెండింగ్లో చిన్న డి ఏ, పీఆర్సీలను అమలు అయ్యేలా కృషి, సి.పి.ఎస్ రద్దు కొరకు కృషిచేసి ఓ.పి.ఎస్ విధానాన్ని కొనసాగించేలా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువస్తానన్నారు. 41 సి.ఆర్.సి. సి చట్టంలో సవరణ చేసేందుకు, జూనియర్ లాయర్స్ కి స్టైఫండ్ వచ్చేలా ప్రయత్నం చేస్తానన్నారు. ప్రైవేటి పాఠశాలల్లో పనిచేస్తున్న సిబ్బంది, జర్నలిస్టులకు ప్రభుత్వం ద్వారా డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల మంజూరుకు ప్రయత్నిస్తానని, అసంఘటితముగా ఉన్న అన్ని రంగాల ప్రైవేట్ ఉద్యోగుల కార్మికులందరికీ హెల్త్ కార్డులు ఇప్పించుటకు కృషి చేస్తానన్నారు. ప్రతి జిల్లా మండల కేంద్రాలలో ఉన్న లైబ్రరీల బలోపేతానికి కృషి, వివిధ వ్యాపారాలకు చిన్న మధ్యతరహా పరిశ్రమలకు ఆర్థికంగా నిలదొక్కుకొనుటకు ప్రభుత్వ సబ్సిడీతో దీర్ఘ మద్యకాలిక రుణాలు మంజూరు చేయిస్తానన్నారు. కాంట్రాక్టు, ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు ప్రభుత్వ ఉద్యోగులకు సమానంగా వేతన సవరణ ఉద్యోగ భద్రత కల్పించేలా కృషి,న్యాయవాదుల వైద్యుల, బ్యాంకు ఉద్యోగుల, సింగరేణి ఉద్యోగుల, కార్మికుల, ఆర్టీస్ ఉద్యోగుల, మున్సిపాలిటీ ఉద్యోగుల, వ్యాపారుల మరియు వివిధ రంగాల లోని వారి సమస్యల పరిష్కారానికి, విద్యా హక్కు చట్టం ప్రకారం 25 శాతం పేద విద్యార్థులకు ఉచిత విద్య కొరకు ప్రభుత్వం ద్వారా రియంబర్స్మెంట్ వచ్చేలా, తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ప్రైవేట్ ప్రభుత్వ విద్యా రంగంలో సమూలమైన మార్పులకు శ్రీకారం చుట్టి పక్కా ప్రణాళికలతో నాణ్యమైన నైపుణ్యమైన విలువలతో కూడిన విద్య అందేలా శాయాశక్తుల కృషి చేస్తానని హామీ ఇస్తున్నానని తెలిపారు. ప్రస్తుతం పట్టభద్రుడా ఎమ్మెల్సీ ఎన్నికల్లో గెలిచేందుకు బిజెపి పార్టీ అభ్యర్థి అంజిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నరేందర్ రెడ్డి ఎన్నికల్లో గెలిచేందుకు కోట్ల రూపాయలను ఖర్చులు చేస్తున్నారన్నారు. ఈ విషయమై ఎన్నికల అధికారికి ఫిర్యాదు సైతం చేస్తామని తెలిపారు. బిజినెస్మేన్లుగా ఉన్న వ్యక్తులు ఎన్నికల్లో పోటీ చేయడం ద్వారా బిజినెస్మేన్ గానే వ్యవహరిస్తారని సర్వీస్మెన్ గా పనికిరారని అన్నారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో పట్టభద్రులు గమనించి సేవ చేసే వ్యక్తులను ఎన్నుకోవాలని సూచించారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో పట్టబద్రులు తనను ఆశీర్వదించి సీరియల్ నెంబర్ 47 లో ఉండే యాదగిరి శేఖర్ రావు పేరు ముందు అంకెల్లో ఒకటి రాసి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ట్రస్మా రాష్ట్ర కోశాధికారి ఎస్. జయ సింహా గౌడ్, జిల్లా అధ్యక్షులు నిత్యానందం, ప్రధాన కార్యదర్శి అరుణ్, జిల్లా అసోసియేట్ ప్రెసిడెంట్ నరసింహారావు, రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ జనార్ధన్, నారా గౌడ్, పాఠశాల శ్రీనివాస్, నగేష్, పృధ్వి, తదితరులు పాల్గొన్నారు.

## హనుమాన్ దీక్ష స్వాములకు వంట పాత్రల అందజేత..


టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



బాన్సువాడ నియోజకవర్గం పోతంగల్ మండలం హంగర్గ గ్రామంలో హనుమాన్ దీక్ష స్వాములకు సామాజిక సేవా కార్యకర్త ఎం.ఏ. హకీమ్ వంటపాత్ర లు అందజేశారు. విలువచేసే వంట పాత్రలను శనివారం స్వాములకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుల, మతాలకు, అతీతంగా అందరు కలిసిమెలిసి ఉండాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో చిట్టేపు శంకర్, రాజు, షేరు, రాములు, అనిల్, తదితరులు, పాల్గొన్నారు.

## దివ్యాంగుల సమస్యలను పరిష్కరించాలి

టైమ్స్ ఆఫ్ వార్త - గాంధారి



జిల్లా కేంద్రంలో 14 సంవత్సరాల లోపు దాదాపు 3,000 మంది దివ్యాంగులు ఉన్నారు. అయితే అనేకమంది దివ్యాంగులకు సదరం సర్టిఫికెట్ లేక ట్రావెలింగ్ అలవెన్స్, ఎస్కార్ట్ అలవెన్స్ మరియు బస్ పాస్, ట్రైన్ పాస్ లాంటి సౌకర్యాలను కోల్పోతున్నారు. వీరికి సదరం సర్టిఫికెట్తో పాటు యూడిఐడి కార్డులను కూడా అందించాలని జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి సురేందర్కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. అలాగే దివ్యాంగులైన విద్యార్థినీ విద్యార్థులకు ప్రత్యేక వ్యాయామ ఉపాధ్యాయులను నియమించాలని ప్రత్యేక ఉపాధ్యాయుడు పెంటయ్య కోరడం జరిగింది. ఈ సమస్యలపై గ్రామీణ అభివృద్ధి అధికారి సురేందర్ సానుకూలంగా స్పందించి దివ్యాంగులకు న్యాయం చేసే విధంగా కృషి చేస్తానని తెలిపారు.

## ఆర్చరీ ఫెడరేషన్ సమావేశంలో ఈగ సంజీవరెడ్డి






టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ స్పోర్ట్స్

ఢిల్లీలో జరుగుతున్న అర్చరీ ఫెడరేషన్ అఫ్ ఇండియా సమావేశంలో నిజామాబాద్ జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ అధ్యక్షుడు, ఆర్చరీ ఫెడరేషన్ అఫ్ ఇండియా ఉపాధ్యక్షుడు ఈగ సంజీవరెడ్డి పాల్గొన్నారు. ఈ సమావేశంలో ఆర్చరీ క్రీడాభివృద్ధి తో పాటు వివిధ అంశాలపై చర్చించారు. ఈ సమావేశంలో ఫెడరేషన్ అఫ్ ఇండియా అర్చరీ ప్రధాన కార్యదర్శి, ఢిల్లీ బీజేపీ అధ్యక్షుడు వీరేంద్ర సచ్ దేవ్, జారండ్ మాజీ ముఖ్యమంత్రి అర్జున్ ముండా, ఫెడరేషన్ అఫ్ ఇండియా కోశాధికారి డాక్టర్ జయిరీస్ పాల్, సహా కార్యదర్శి గుంగన్ అబ్రోల్, తెలంగాణ అర్చరీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి అరవింద్, పలు రాష్ట్రల అధ్యక్ష, కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## డంపింగ్ యార్డు పరిశీలన

టైమ్స్ ఆఫ్ వార్త - మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి

మహబూబాబాద్ మునిసిపాలిటీ కి చెందిన డంపింగ్ యార్డును, పట్టణంలో జరుగుతున్న వివిధ అభివృద్ధి పనులను శనివారం (స్థానిక సంస్థల) అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో పరిశీలించారు. ఈ సందర్భంగా మునిసిపాలిటీ నుంచి ఎంత చెత్త సేకరణ జరుగుతోంది, ఎన్ని ట్రాక్టర్లు, ఆటోలు ఉన్నాయని అడిగారు. రోజుకు ఎన్ని మెట్రిక్ టన్నుల చెత్తను ట్రాక్టర్లు, ఆటోల ద్వారా డంపింగ్ యార్డుకు తరలిస్తున్నారని వివరాలు అడిగి తెలుసుకున్నారు. పట్టణంలో సేకరించిన చెత్తను యార్డులో వేరు చేస్తున్న విధానాన్ని పరిశీలించారు. అదేవిధంగా పట్టణంలోని కూరగాయల మార్కెట్, ఇతర ప్రాంతాలలో చెత్త సేకరణ, పారిశుద్ధ్య నిర్వహణ పనులను తనిఖీ చేసి, కార్మికులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో మునిసిపల్ కమిషనర్ ఎన్.రవీందర్, శానిటరీ ఇన్స్పెకర్ కర్ణాకర్, తోట రాజేష్, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ క్రాంతీ తదితరులు పాల్గొన్నారు.



TIMES OF VARTHA (23-02-2025)MAD_times of varha main (13-2).qxd 2/23/2025 6:11 AM Page 4



# స్థానిక సంస్థల్లో యువతకు ప్రాధాన్యతను ఇవ్వాలి

- సోషల్ మీడియాలో యువజన కాంగ్రెస్ నాయకులు యాక్టివ్ కావాలి.
- ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి వివరించండి... కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు యుగేందర్ రెడ్డి.
- రామచంద్రు నాయక్ పై అసత్య ఆరోపణలు మానుకోండి
- డోర్నకల్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు శాగంటి సందీప్



టైమ్స్ ఆఫ్ వార్త - మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి

హైదరాబాదులో గత కొన్ని రోజుల క్రితం యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు జక్కిడి శివశరణ్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన సోనియమ్మ కుటీరం యువ క్రాంతి బునియాది శిక్షణ తరగతులను ముగించుకొని సొంత నియోజకవర్గానికి వచ్చిన డోర్నకల్ యువజన కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు శాగంటి సందీప్ ని నియోజకవర్గ వివిధ మండల అధ్యక్షులు ఘనంగా శాలువాతో సత్కరించి ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ జిల్లా నాయకుడు వంటికొమ్ము యుగేందర్ రెడ్డి పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అనేక సంక్షేమ పథ కాలను ప్రజలకు వివరించాలని వంటి కొమ్ము యుగంధర్ రెడ్డి యువజన కాంగ్రెస్ నాయ కులకు సూచించారు. అంతేకాకుండా యువత తలుచుకుంటే కానిది ఏం లేదని చెప్పుకొచ్చారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ డోర్నకల్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు శాగంటి సందీప్ మాట్లాడుతూ వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో యువకులకు ప్రాధాన్యత ఇవ్వాలని పార్టీని కోరారు, నియోజకవర్గ స్థాయిలో యువజన కాంగ్రెస్ నాయకులు సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉండాలని ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ పథకాలను నిత్యం పోస్టులు పెట్టాలని మనవి చేశారు. అంతేకాకుండా ప్రభుత్వ విప్, నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్రు నాయక్ పైన అసత్య ప్రచారాలు చేస్తున్నారని చెప్పుకొచ్చారు, 2010 లో రామచంద్రు నాయక్ అసలు రాజకీయాల్లోనే లేరని గుర్తు చేశారు. రాజకీయాల్లోకి రాకముందు జరిగిన భూమి వివాదానికి ఈరోజు రాజకీయానికి సంబంధం ఏముందో ఒకసారి గమనించాలని కోరారు. కొంతమంది జర్నలిస్టు ముసుగులో రాజకీయం చేస్తున్న వ్యక్తులు కావాలని రామచంద్రు నాయక్ ఎదుగుదలను ఓర్వలేక కావాలని తన ప్రతిష్టకు భంగం కలిగించే విధంగా అనేక వాట్సాప్ లో పోస్టులు పెడితే భారీ మూల్యం చెల్లించాల్సి వస్తుందని అన్నారు. తన భూమి తన వ్యక్తిగత విషయమని దానిని పార్టీకి, ప్రభుత్వానికి పూయడం సబాబు కాదని అన్నారు. రామచంద్రు నాయక్ ను రాజకీయంగా ఎదురుకోలేకనే వ్యక్తిగతంగా దాడులు చేస్తున్నారని హేదేవా చేశారు. రామచంద్రు నాయక్ ఒక డాక్టర్ గా వైద్యం చేసుకుంటే అనేక లక్షల సంపాదించేవాడని డబ్బుని పక్కనపెట్టి పేద ప్రజలకు సేవ చేయాలనే దృఢ సంకల్పంతోని డోర్నకల్ నియోజకవర్గంలో 10 - 15 సంవత్సరాలు తిరిగి ఎమ్మెల్యే అయితే కొంతమంది ఓర్చుకోలేకనే ఒక గిరిజన నాయకుని పై ఇవన్నీ చేస్తున్నారని గుర్తు చేశారు. వచ్చే స్థానిక ఎన్నికల్లో యువజన కాంగ్రెస్ పార్టీ ముందు వరుసలో ప్రచారంలో పాల్గొని పార్టీ గెలుపుకు పునాదులు వెయ్యాలని మనవి చేశారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ పార్టీ చిన్నగూడూరు మండల అధ్యక్షుడు దాసరి రాజు ముదిరాజ్, డోర్నకల్ అధ్యక్షులు బట్టుల రాజు, కురవి మండల అధ్యక్షులు దడిగల శరత్, మరిపెడ అధ్యక్షుడు బానోతు నరేష్, వైస్ ప్రెసిడెంట్ సునీల్, సురేష్, ప్రధాన కార్యదర్శి మేఘనాథ్, రమేష్, స్వాతి, సాయి తదితరులు పాల్గొన్నారు.

# సిబ్బంది సమస్యల పరిష్కారానికై పోలీస్ దర్బార్

**రామగుండం సిపి ఎం శ్రీనివాస్, ఐపిఎస్, ఐజి**

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-




పోలీసులు విధి నిర్వహణలో భాగంగా ఎన్నో ఒత్తిడిలను ఎదుర్కోవాల్సి ఉంటుందని పోలీస్ సిబ్బంది సమస్యల పరిష్కారానికే పోలీస్ దర్బార్ నిర్వహించడం జరుగుతుందని రామగుండం పోలీస్ కమిషన్ ఎం శ్రీనివాస్, ఐపీఎస్, ఐజి తెలిపారు. శనివారం రామగుండం పోలీస్ కమిషనరేట్ స్పెషల్ పార్టీ, క్యూఆర్టీ సిబ్బంది, అధికారులకు రామగుండం పోలీస్ హెడ్ క్వార్టర్ల లో పోలీస్ దర్బార్ కార్యక్రమం నిర్వహించగా, ఈ కార్యక్రమానికి సిపి ఎం శ్రీనివాస్, ఐపిఎస్, ఐజి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా స్పెషల్ పార్టీ, క్యూఆర్టీ సిబ్బందితో మాట్లాడి, సమస్యలను, వినతులను ఒక్కొక్కరిని అడిగి తెలుసుకొని, సిబ్బంది అడిగిన వినతులను, సమస్యలను వెంటనే పరిష్కరించే విధంగా చూస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా సిపిఎం శ్రీనివాస్ ఐపిఎస్, ఐజి మాట్లాడుతూ, ఎలాంటి సమస్య ఉన్న దర్బార్ లో చెప్పడం ఇబ్బందిగా ఉంటే నేరుగా తన కార్యాలయానికి వచ్చి, తనను కలిసి చెప్పవచ్చునని తెలిపారు. స్పెషల్ పార్టీ, క్యూఆర్టీ పోలీస్ విధి నిర్వహణలో భాగంగా ఎన్నో పని ఒత్తిళ్లను ఎదుర్కొవాల్సి వుంటుందని, క్రమశిక్షణ, ప్రణాళికబద్ధంగా విధులు నిర్వహించడంతో ఈ ఒత్తిళ్లను అధిగమించవచ్చునని తెలి పారు. కానీ వ్యక్తిగత కారణాలతో ఎదురయ్యే మానసిక ఒత్తిళ్లు చాలా ప్రమాదకరమని, కొన్ని సందర్భాల్లో ఈ ఒత్తిళ్ల కారణంగా ఆరోగ్య సమస్యలు ఎదుర్కోనాల్సి వస్తుందని, కొన్ని సందర్భాల్లో ఒత్తిళ్లు తట్టుకోలేక క్షణికావేశంలో తీసుకునే నిర్ణయాలతో కుటుంబ రోడ్డున పడుతుందని, ముఖ్యంగా క్షణికావేశంలో తప్పుడు నిర్ణయాలు తీసుకునే ముందు మీ కుటుంబ గురించి ఆలోచిం చాలని సూచించారు. సిబ్బంది క్రమశిక్షణతో విధులను నిర్వర్తించాలని రామగుండం కమిషనరేట్ కి, తెలంగాణ పోలిసులకు మంచిపేరు తీసుకురావాలన్నారు. బయట విధులకు వెళ్ళినప్పుడు ఇబ్బందులుంటే సంబందిత అధికారులకు తెలియజేయాలన్నారు. సిబ్బంది క్రమశిక్షణతో, మంచిప్రవర్తనతో విధులు నిర్వర్తించినప్పుడు అధికారులు మీ వెంట ఉ ంటారని తెలిపారు. ఈసందర్భంగా సిబ్బందికి చేయవలసిన విధులు, చేయకూడని పనుల గురించి పలు సూచనలు, ఆదేశాలు జారీ చేశారు. చెడు వ్యసనాలకు, చెడు స్నేహాలకు అలవాటు పడి, విధులలో నిర్లక్ష్యం వహించిన, పోలీస్ శాఖ ప్రతిష్టకి భంగం కలిగించే విధంగా ప్రవర్తించిన శాఖ పరమైన చర్యలు తీసుకొవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డిసిపి అడ్మిన్ సి రాజు, ఏఆర్ ఏసిపి ప్రతాప్, ఆర్ఐ లు దామోదర్, శ్రీనివాస్, ఆర్ ఎస్ఐ లు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఒత్తిడిని అధిగమించి మంచి మార్కులు సాధించాలి

**బెల్లంపల్లి రూరల్ సిఐ సయ్యద్ అష్ఫలూద్దీన్**



టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

త్వరలో జరగనున్న పదో తరగతి వార్షిక పరీక్షల్లో విద్యార్థులు ఎలాంటి ఒత్తిడికి లోనుకాకుండా మంచిగా పరీక్ష రాసి, మంచి మార్కులు సాధించాలని జిల్లాలోని బెల్లంపల్లి రూరల్ సీఐ సయ్యద్ అష్ఫలూద్దీన్ సూచించారు. శనివారం ఆయన బెల్లంపల్లి రూరల్ సర్కిల్ పరిధిలోని నెన్నెల గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించారు. ముందుగా పాఠశాలలో ఏర్పాటు చేసిన ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ బూత్ ను సందర్శించి, పలు సలహాలు, సూచనలు అందజేశారు. అనంతరం పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని గురించి విద్యార్థులు, సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో నెన్నెల ఎస్ఐ ప్రసాద్, పోలీస్ సిబ్బంది, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## సిఐటియు ఆధ్వర్యంలో నూతల జిఎం కు ఘన సన్మానం

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-




జిల్లాలోని సింగరేణి శ్రీరాంపూర్ ఏరియా నూతన జిఎంగా బాధ్యతలు చేపట్టిన ఏరియా జిఎం ఎం శ్రీనివాస్ ను సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్(సిఐటియు)ఆధ్వర్యంలో యూనియన్ నాయకులు ఏరియా జిఎం కార్యాలయంలో శనివారం మర్యాదగా పూర్వకంగా కలిసి, ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా యూనియన్ బ్రాంచ్ అధ్యక్షుడు గుల్ల బాలాజీ, బ్రాంచ్ కార్యదర్శి అంబాల శ్రీనివాస్ ల ఆధ్వర్యంలో జిఎంను శాలువాతో ఘనంగా సన్మానించి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎన్నికల నిర్వహణలో శిక్షణ ముఖ్యమైనది

**జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-



మెదక్, నిజామాబాద్, ఆదిలాబాద్, కరీంనగర్ ఉపాధ్యాయ, పట్టభద్రుల నియోజకవర్గాల శాసనమండలి సభ్యుల ఎన్నికలు సమర్థవంతంగా నిర్వహించడంలో అధికారులు, సిబ్బంది పొందుతున్న శిక్షణ ముఖ్యమైనదని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. శనివారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో ప్రిసైడింగ్, సహాయ ప్రిసైడింగ్ అధికారులకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్ తో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, ఎన్నికలు సమర్థవంతంగా నిర్వహించడంలో అధికారులు, సిబ్బందికి ఇస్తున్న శిక్షణ ముఖ్యమైనదన్నారు. శిక్షణలో నేర్చుకున్న అంశాలను తూచా తప్పకుండా పాటించి, ఎన్నికల ప్రక్రియ ప్రశాంత వాతావరణంలో జరిగేలా అధికారులు, సిబ్బంది విధులు నిర్వహించాలని తెలిపారు. పోలింగ్ ఒక రోజు ముందు ప్రిసైడింగ్, సహాయ ప్రిసైడింగ్ అధికారులు వారికి కేటాయించిన పోలింగ్ కేంద్రాలను సందర్శించాలని సూచించారు. జిల్లాలో పట్టభద్రుల శాసనమండలి సభ్యుల ఎన్నిక కొరకు 40 పోలింగ్ కేంద్రాలు, ఉపాధ్యాయ శాసనమండలి సభ్యుల ఎన్నిక కొరకు 18 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని, ప్రతి పోలింగ్ కేంద్రానికి 300 మీటర్ల వ్యాసార్థం పరిధిలో రాజకీయ పార్టీలు, అభ్యర్థులకు సంబంధించి ఎలాంటి ప్రచార సంబంధిత అంశాలు ఉండకూడదని తెలిపారు. పోలింగ్ సమయంలో బ్యాలెట్ బాక్స్ లో ఉన్న స్లిప్పులు, రిజిస్టర్లో నమోదు చేసిన వివరాలలో ఎలాంటి బేధాలు ఉండకూడదని, ఓటర్లు, రిజిస్టర్లు, సంతకాలు, పరికరాల ఇతర అన్ని అంశాలలో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. పోలింగ్ సమయంలో ఓటర్ల గోప్యతకు ప్రాముఖ్యత ఇవ్వాలని, ఎన్నికల ప్రక్రియకు సంబంధించి ప్రతి అంశంపై అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. ఎన్నికలలో పోలింగ్ శాతం పెంపొందించాలని, ఎన్నికల ప్రక్రియపై పిఓ లు, ఏపిఓ లకు మాన్యువల్ అందించడం జరుగుతుందని, ఈ మాన్యువల్ ప్రకారంగా ఎన్నికల నిబంధనలను తప్పనిసరిగా పాటించాలన్నారు. ఫిబ్రవరి 27న ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు జరుగనున్న పోలింగ్ ప్రక్రియ ముగిసిన అనంతరం బ్యాలెట్ బాక్సులను పోలింగ్ కేంద్రం నుండి స్ట్రాంగ్ రూమ్ కు, అక్కడి నుండి కరీంనగర్ కు తరలించేందుకు ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలవుతున్న ఎవరైనా నిబంధనలను ఉల్లంఘించినట్లయితే మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ కింద చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## విద్యార్థుల ఆత్మహత్యలకు కారణమవుతున్న విద్యాసంస్థలను రద్దు చేయాలి

**పి.డి.ఎస్.యూ జిల్లా కార్యదర్శి రాజేశ్వర్**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



విద్యార్థుల వరుస ఆత్మహత్యలకు కారణం అవుతున్న శ్రీ చైతన్య విద్యా సంస్థలను రాష్ట్ర వ్యాపితంగా రద్దు చేయాలని పి.డి.ఎస్.యూ జిల్లా ప్రధాన కార్యదర్శి జన్నారపు రాజేశ్వర్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా నిజామాబాద్ నగరంలో జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఏవో కు పి.డి.ఎస్.యూ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ప్రతి ఏటా వందల మంది విద్యార్థులు శ్రీ చైతన్య విద్యాసంస్థలలో చనిపోతున్నారని, ఇటీవల తాజాగా ఖమ్మం జిల్లాలో శ్రీ చైతన్య విద్యా సంస్థలో యోగ నందిని అనే విద్యార్థి ఆత్మహత్యాకు పాల్పడి మృతి చెందారని, ఆత్మహత్యకు కారణమైన వారిని కఠినంగా చట్టప్రకారం శిక్షించాలని, అదేవిధంగా బాధిత కుటుంబానికి 50 లక్షల ఎక్స్గ్రేషియా ఇవ్వాలని, శ్రీ చైతన్య విద్యాసంస్థల్లో విద్యార్థులను ర్యాంకుల కోసం మార్కుల కోసం మానసికంగా తీవ్ర ఇబ్బందుల గురిచేస్తూ కనీస సౌకర్యాలు కల్పించకుండా నాసిరకం భోజనం పెడుతూ లక్షల రూపాయలు ఫీజులు వసూలు చేస్తున్నారని, అనుమతి లేకుండా వందల సంఖ్యలో శ్రీ చైతన్య బ్రాంచ్ లను నెలకొల్పోతున్నారని ఆరోపించారు. ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకొని వరుస ఆత్మహత్యలపై సమగ్రంగా విచారణ జరపాలని, రాష్ట్ర వ్యాప్తంగా శ్రీ చైతన్య విద్యా సంస్థలను రాష్ట్ర ప్రభుత్వం బ్యాన్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పి.డి.ఎస్.యూ జిల్లా సహాయ కార్యదర్శి ప్రిన్స్, జిల్లా నాయకులు నిఖిల్, నగర నాయకులు విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు గురుకుల టిజి సెట్- 2025

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-



తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో ప్రవేశం కొరకు ఆదివారం గురుకుల టీజీ సెట్ నిర్వహించనున్నట్లు తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల కాళేశ్వరం జోన్ 1 జోనల్ అధికారిని హెచ్ అరుణ కుమారి శనివారం ప్రకటనలో తెలిపారు. గురుకుల పాఠశాలలో ఐదవ తరగతి విద్యార్థులకు కామన్ ఎంట్రన్స్ పరీక్ష, ఆరో తరగతి నుండి తొమ్మిదవ తరగతి వరకు గల బ్యాక్లాగ్ వేకెన్సీల ప్రవేశ పరీక్ష కొరకు సోషల్ వెల్ఫేర్, ట్రైబల్ వెల్ఫేర్ సొసైటీలకు సంబంధించిన మంచిర్యాల జిల్లా వ్యాప్తంగా వివిధ పరీక్ష కేంద్రాలలో, పరీక్ష నిర్వహణ కొరకు పలువురు చీఫ్ సూపరింటెండెంట్ లను, డిపార్ట్మెంట్ అధికారులను, నోడల్ అధికారులను నియమించామని, పకడ్బందీగా పరీక్షలు నిర్వహించడానికి అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని తెలిపారు. పరీక్ష రాసే విద్యార్థులు హాల్ టికెట్ తో పాటు నీలిరంగు, నలుపు రంగు బాల్ పాయింట్ పెన్నులు, పరీక్ష ప్యాడ్ ను పరీక్ష కేంద్రానికి తీసుకురావాలని సూచించారు. పరీక్ష ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు నిర్వహించడం జరుగుతుందని, విద్యార్థులు గంట ముందే పరీక్ష కేంద్రానికి చేరుకోవాలన్నారు.

## 'సంపూర్ణ సురక్ష కేంద్రం' ఆధ్వర్యంలో మెగా హెల్త్ క్యాంపు

టైమ్స్ ఆఫ్ వార్త - మహబూబాబాద్, జిల్లా ప్రతినిధి




శనివారం బయ్యారం మండలం గంధంపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని, కొత్తపేట సబ్ సెంటర్ పరిధిలోని నామాలపాడు, సమ్మక్క సారక్క టెంపుల్ పరిధిలో "సంపూర్ణ సురక్ష కేంద్రం" ఆధ్వర్యంలో మెగా హెల్త్ క్యాంపు నిర్వహించారు. ప్రోగ్రామ్ అధికారి డాక్టర్ విజయ కుమార్ మాట్లాడుతూ ఈ మెగా హెల్త్ క్యాంపు దాదాపు 284 మందిని ఓపి ద్వారా పాల్గొన్నారని , ఇందులో అందరికీ జనరల్ చెకప్ తో పాటు బీపీ షుగర్, చెవి ముక్కు గొంతు, స్త్రీ వైద్య నిపుణులచే స్త్రీలను కూడా పరీక్షలు చేశామన్నారు., అదేవిధంగా శ్రీ సత్య లైన్స్ ఐ హాస్పిటల్స్ సహాయ సహకారంతో ఉచిత కంటి పరీక్షలు చేయడం జరిగిందని రెండు వారాల నుంచి దగ్గు ఉన్న వాళ్ళందరికీ, క్షయ వ్యాధికి సంబంధించిన తెమడ పరీక్ష తీసుకున్నామన్నారు. హెచ్ఐవి ఎయిడ్స్ పై అవగాహన కల్పించామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రామ్ అధికారి డాక్టర్ శ్రవణ్ కుమార్ కుమార్,స్త్రీ వైద్య నిపుణులు డాక్టర్ కీర్తి, డాక్టర్ ఉస్మాన్, డాక్టర్ సాగర్, డాక్టర్ వరుణ్, డాక్టర్ శివ, డాక్టర్ పృథ్వి, హెల్త్ ఎడ్యుకేటర్స్ కెవి రాజు,పురుషోత్తం సబ్ యూనిట్ ఆఫీసర్ రామకృష్ణ, ఎన్ టి ఈ పి కోఆర్డినేటర్ నీలిమ శ్వేత, అశోక్,,సంపూర్ణ సురక్ష కేంద్ర మేనేజర్ రమేష్, కౌన్సిలర్ రమేష్ ఎస్టీ రమేష్, నూతన్, ఫార్మసిస్ట్ ప్రసాద్ సూపర్వైజర్ కృష్ణ చైతన్య,, దిశ సారయ్య,పాల్గొన్నారు.

## అప్లికేషన్ దారులు అందరూ అందుబాటులో ఉండాలి

టైమ్స్ ఆఫ్ వార్త - సంస్థాన్ నారాయణపురం రిపోర్టర్ గజం శ్రవణ్



యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం పుట్టపాక రాష్ట్ర ప్రభుత్వం ద్వారా అభయ హస్తం లో భాగంగా త్రిఫ్ట్ ఫండ్ పథకం కొరకు పుట్టపాక చేనేత కళాకారులు దరఖాస్తు చేసుకున్నారు. అప్లికేషన్ లో నమోదు చేసుకున్న ప్రకారం జిల్లా చేనేత సహాయ సంచాలకులు యాదాద్రి భువనగిరి జిల్లా అధికారులు పరిశీలించుటకు (చెకింగ్ చేయుటకు) వస్తున్నారు. అప్లికేషన్ దారులు అందరూ అందుబాటులో ఉండి, చేసే పనిని వచ్చిన అధికారులకు చూపెట్టాలి. లేనిచో త్రిఫ్ట్ ఫండ్ పథకం నకు పర్మిషన్ ఇవ్వరు. కావున మీరందరూ మీయొక్క పనిలో అనగా జియో ట్యాగ్ మగ్గం ఉన్నవారు మగ్గం నేసే విధంగా, అనుబంధ చేనేత కళాకారులు రంగులు అద్దకం, నిలువు పాయలు కట్టడం, రాట్నం త్రిప్పడం, డిజైనింగ్ చేయడం పనులలో అందుబాటులో ఉండగలరు. ఎట్టి పరిస్థితులలో మీరు అలసత్వం చేయకూడదు.

TIMES OF VARTHA (23-02-2025)MAD_times of varha main (13-2).qxd 2/23/2025 6:12 AM Page 5

since 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
ఆదివారం,
23-02-2025


# బీసీల జోలికి వస్తే ఊరుకునేది లేదు

**మాల సంఘం నేత పైడిమల్ల నర్సింగ్ బహిరంగ క్షమాపణ చెప్పాలి**

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-



గత పది రోజుల కిందట బీసీలపై మాల సంఘం మాల మహానాడు రాష్ట్ర నాయకుడు, కాంగ్రెస్ నేత పైడిమల్ల నర్సింగ్ చేసిన అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నావని, బీసీ లను విమర్శిస్తే ఊరుకునేది లేదని జాతీయ బీసీ సంక్షేమ సంఘం పట్టణ అధ్యక్షుడు సకినాల శంకర్, జిల్లా ప్రధాన కార్యదర్శి నేరెళ్ల వెంకటేష్, గౌరవ అధ్యక్షుడు పోలు శ్రీనివాస్, యువజన అధ్యక్షుడు ముడారపు శేఖర్ లు తెలిపారు. శనివారం పట్టణ ప్రెస్ క్లబ్లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ, బీసీలపై పైడిపల్లి నర్సింగ్ చేసిన అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని, నర్సింగ్ బీసీ లకు బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో జరగబోయే పరిణామాలకు పూర్తి బాధ్యత నర్సింగే వహించాల్సి ఉంటుందని తెలిపారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలు ఐక్యమత్యంతో ఉండి బహుజన రాజ్యాధికారం సాధించాల్సింది పోయి, జనాభాలో అధిక భాగం ఉన్న బీసీ లను కించపరిచేలా ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన రాష్ట్ర నేత ఈవిధంగా బీసీ లను కించపరిచేలా మాట్లాడటం బహుజనుల ఐక్యతను దెబ్బతీయటమే అవుతుందని, దీనితో అగ్రవర్ణాలలో బహుజనులు చులకన అవుతారని తెలిపారు. బీసీ పోరాట ఫలితంగానే రాష్ట్రంలో బీసీ కులగణన జరిగిందని, కాంగ్రెస్ నాయకుడైన పైడిమల్ల నర్సింగ్ కు ఆ విషయం తెలియకపోవడం బాధాకరమన్నారు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బీసీ కుల గణనకు అనుకూలంగా మాట్లాడిన, ముఖ్యమంత్రి కాదని, బీసీల మధ్య చిచ్చుపెట్టే విధంగా ఆ పార్టీ నేత ఎలాంటి వ్యాఖ్యలు చేయడం సిగ్గుచేటు అన్నారు. స్థానిక ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామి సైతం బీసీ ఉద్యమాన్ని గుర్తించారని, బహుజనులు ఐక్యమత్యంగా ఉంటేనే రాజ్యాధికారం సాధ్యమని వారి నేతలు చెప్పిన మాటలను ఆ పార్టీ నేతలే విస్మరించడం సబబు కాదన్నారు. బీసీల పోరాట ఫలితాన్ని నేడు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్ష పదవికి బీసీకి కట్టబెట్టిందని, అదేవిధంగా కేంద్రంలో అధికారంలో ఉన్న మరో జాతీయ పార్టీ అయిన బిజెపి బీసీ నేతకు కేంద్ర మంత్రి పదవి ఇచ్చిందని గుర్తు చేశారు. ఎస్సీ, ఎస్టీ లో జరుగుతున్న అన్యాలను నిరసిస్తూ బీసీ లు సైతం వారి పోరాటానికి మద్దతు తెలిపారని, అనే విషయాన్ని మరచి బీసీలను చులకనగా మాట్లాడడం సిగ్గుచేటు అన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ సంఘాలను కలిపి ముందుకు వెళ్లాల్సిన సమయంలో ఇలాంటి వ్యాఖ్యలు చేయడం సరైనది కాదన్నారు. ఇప్పటికైనా మాల మహానాడు రాష్ట్ర నాయకుడు, కాంగ్రెస్ నేత పైడిమల్ల నర్సింగ్ బీసీ లకు భేషరతుగా, బహిరంగ క్షమాపణ చెప్పాలన్నారు. ఇప్పటికైనా ఆయన తన వైఖరి మార్చుకొని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల ఐక్యతను చాటుతూ, బహుజన రాజ్యాధికారం సాధన దిశగా ముందుకు రావాలని సూచించారు. బీసీలపై నర్సింగ్ చేసిన వ్యాఖ్యలపై కాంగ్రెస్ పార్టీ నేతలు, మాల మహానాడు నేతలు సైతం స్పందించి, వివరణ ఇవ్వాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ నాయకులు రామసాని శేఖర్, బేర వేణుగోపాల్, దేవరపల్లి ప్రభాకర్, పోలు సంపత్, మునిశెట్టి సత్యనారాయణ, ఎం శంకర్ లు పాల్గొన్నారు.

# భక్తులకు ఇబ్బందులు కలగకుండా చూసుకోవాలి

- మంచిర్యాల డిసిపి ఏ భాస్కర్ ఐపిఎస్
- వేలాల జాతర ఏర్పాట్లు పరిశీలించిన డిసిపి

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:



జిల్లాలోని జైపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో మహాశివరాత్రి సందర్భంగా ఫిబ్రవరి 26 నుండి 28 వరకు జరగనున్న వేలాల జాతరలో ప్రజలకు, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని మంచిర్యాల డిసిపి ఏ భాస్కర్ ఐపీఎస్ సూచించారు. శనివారం ఆయన పోలీస్ అధికారులతో కలిసి, వేలాల గుట్ట పైన, వేలాల గ్రామంలో గల ఆలయాలను, తదితర ప్రాంతాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జాతరలో ప్రజలకు, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని, ఎలాంటి ప్రమాదాలకు ఆస్కారం లేకుండా రోడ్డు మరమ్మతులు చేయించాలని సూచించారు. జాతర సమయంలో ట్రాఫిక్ సమస్య రాకుండా, జాతరకు వచ్చిన ప్రజలకు ఇబ్బందులు కలగకుండా, దేవుని దర్శనం చేసుకుని, వారు క్షేమంగా గమ్యస్థానాలకు చేరే విధంగా అన్ని ఏర్పాట్లు చేయాలన్నారు. ఈసందర్భంగా వేలాల గుట్ట పైన, వేలాల గ్రామంలో గల ఆలయాలను, గోదావరిలో స్నాన ప్రదేశాలను, పార్కింగ్ ప్రదేశాలను సందర్శించి, అధికారులకు పలు సలహాలు, సూచనలు అందజేశారు. ఈ కార్యక్రమంలో జైపూర్ ఏసిపి వెంకటేశ్వర్లు, శ్రీరాంపూర్ సిఐ వేణుచందర్, జైపూర్ ఎస్ఐ శ్రీధర్ లు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలలో పూర్తి సౌకర్యాలు కల్పించాలి

**జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-



ప్రభుత్వ పాఠశాలలు, ఆశ్రమ, గురుకుల పాఠశాలలలో విద్యార్థుల సౌకర్యార్థం పూర్తి స్థాయిలో సదుపాయాలు కల్పించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. శనివారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్ తో కలిసి జిల్లా విద్యాశాఖ, ఇంటర్మీడియట్, వెనుకబడిన తరగతులు, షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి, అల్ప సంఖ్యాక వర్గాల శాఖల అధికారులు, సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలలు ఆశ్రమ, గురుకుల పాఠశాలలు, కస్తూరిబా గాంధీ విద్యాలయాలు, వివిధ సంక్షేమశాఖ పరిధిలో కొనసాగుతున్న వసతి గృహాలలో విద్యార్థినీ, విద్యార్థుల సౌకర్యార్థం పూర్తి స్థాయిలో సదుపాయాలు కల్పించేందుకు అధికారులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. కార్పొరేట్, ప్రైవేట్ విద్యా సంస్థలకు ధీటుగా అన్ని ప్రభుత్వ పాఠశాలలలో సకల సౌకర్యాలు కల్పించడంలో భాగంగా ప్రతి పాఠశాలలో త్రాగునీరు, విద్యుత్, వంటశాలలు, భోజనశాలలు, మూత్రశాలలు, శౌచాలయాలు, ప్రహారీగోడ, అదనపు గదులు ఇతర అన్ని రకాల మౌళిక సదుపాయాలు కల్పించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. గిరిజన సంక్షేమ, సాంఘిక సంక్షేమ, మైనార్టీ సంక్షేమ, వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖల పరిధిలోని పాఠశాలల్లో సదుపాయాల కల్పనపై ప్రత్యేక దృష్టి సారించాలని, జిల్లాలోని నెన్నెల, కాసీపేట, హాజీపూర్, జన్నారం, తాండూర్ మండలాల గిరిజన విద్యార్థుల కొరకు ప్రధానమంత్రి జెయుజిఏ పథకం క్రింద నూతన వసతిగృహ ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సూచించారు. విద్యార్థుల సంక్షేమంపై వసతిగృహాల సంక్షేమ అధికారులకు శిక్షణ తరగతులు నిర్వహించాలని, వసతిగృహాలలో విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ అవసరమైతే సమీప ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యుల సహకారం తీసుకోవాలని తెలిపారు. గ్రామీణ ప్రాంతాలలోని ప్రభుత్వ పాఠశాలల భవనాలకు ప్రహారీగోడ ఏర్పాటు చేసేందుకు సంబంధిత మండల పరిషత్ అభివృద్ధి అధికారి సమన్వయంతో చర్యలు తీసుకోవాలన్నారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు, భోధనేతర సిబ్బంది నిబంధనలు ఉల్లంఘించినట్లయితే తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి శాఖ ఉపసంచాలకులు పోటు రవీందర్ రెడ్డి, జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి ఏ పురుషోత్తం, జిల్లా అల్ప సంఖ్యాక వర్గాల సంక్షేమశాఖ అధికారి నీరటి రాజేశ్వరి, సాంఘిక సంక్షేమశాఖ అధికారి నాగేశ్వర్ రావు, ఇంటర్మీడియట్ విద్యాధికారి అంజయ్య, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

**ఉద్యోగుల సమస్యల సాధనలో టీఎన్జీవో ముందు**

# త్వరలోనే ఉద్యోగుల సమస్యలు పరిష్కారం

**టీఎన్జీవో కేంద్ర సంఘం అధ్యక్షుడు, అఖిలభారత రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సమాఖ్య జాతీయ ఉపాధ్యక్షుడు మారం జగదీశ్వర్**

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-



ఉద్యోగుల సమస్యల సాధన కొరకు టీఎన్జీవో ఎల్లప్పుడూ ముందు ఉంటుందని టీఎన్జీవో కేంద్ర సంఘం అధ్యక్షుడు, అఖిల భారత రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సమాఖ్య జాతీయ ఉపాధ్యక్షుడు మారం జగదీశ్వర్ తెలిపారు. శనివారం ఆయన జిల్లాలో పర్యటించారు. ఈ సందర్భంగా జిల్లా కేంద్రమైన మంచిర్యాల పట్టణంలోని టీఎన్జీవో భవనంలో టిఎన్జీవో జిల్లా అధ్యక్షుడు గడియారం శ్రీహరి ఆధ్వర్యంలో ఆయనను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా నిర్వహించిన విలేకరుల సమావేశంలో జగదీశ్వర్ మాట్లాడుతూ, సిపిఎస్ వ్యవస్థను రద్దుచేసి, పాత పెన్షన్ వ్యవస్థను ఓపిఎస్ ను అమలు చేయాలని డిమాండ్ చేశారు. జిఓ నెంబర్ 317 బాధితుల సమస్యలు పరిష్కరించాలన్నారు. పిఆర్సి అమలు చేయాలని, పెండింగ్ లో ఉన్న డిఏ లను వెంటనే విడుదల చేయాలని, ఉద్యోగులకు ఇవ్వాల్సిన పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని కోరారు. ఉద్యోగుల సమస్యలపై రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, అదేవిధంగా ఉద్యోగుల సమస్యలపై ఏర్పాటుచేసిన క్యాబినెట్ సబ్ కమిటీ చైర్మన్, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, సభ్యులు దుద్దిల్ల శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్ ల దృష్టికి తీసుకెళ్లి, చర్చలు జరిపి, సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. ఉద్యోగుల సమస్యలు తొందరలోనే పరిష్కారమవుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టిఎన్జీవో జిల్లా అసోసియేట్ అధ్యక్షుడు శ్రీపతి బాపురావు, కోశాధికారి ఏ సతీష్ కుమార్, ఉపాధ్యక్షులు కేజియా రాణి, శ్రీనివాస్, రామ్ కుమార్, అంజయ్య, నరేందర్, సంయుక్త కార్యదర్శులు సునీత, పద్మలత ప్రభు, వెంకటకృష్ణ, పబ్లిసిటీ కార్యదర్శి యూసఫ్, ఆర్గనైజింగ్ కార్యదర్శి శ్రావణ్, మంచిర్యాల యూనిట్ కార్యదర్శి అజయ్, మందమర్రి యూనిట్ అధ్యక్షుడు సుమన్, బెల్లంపల్లి యూనిట్ అధ్యక్షుడు వెంకటేష్, జిల్లా కార్యవర్గ సభ్యులు మోసిన్, కుమార్, సంజీవ్, ప్రణవానంద్ లు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి గెలుపునకు కృషి చేయాలి

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-



జరగనున్న ఉమ్మడి ఆదిలాబాద్, కరీంనగర్, నిజామాబాద్, మెదక్ జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఆల్ఫోర్స్ నరేందర్ రెడ్డి గెలుపునకు యువజన కాంగ్రెస్, కాంగ్రెస్ నాయకులు కృషి చేయాలని యువజన కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి బంధం ఉమేష్ రెడ్డి, జిల్లా అధ్యక్షుడు రావుల అనిల్, చెన్నూరు నియోజకవర్గం అధ్యక్షుడు ఎండి నయీం లు కోరారు. శనివారం పట్టణంలోని ఐఎన్టియుసి కార్యాలయంలో నిర్వహించిన సమావేశానికి వారు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా యువజన కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి బంధం ఉమేష్ రెడ్డి ని శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం నిర్వహించిన సమావేశంలో అతిథులు మాట్లాడుతూ, ప్రతి ఒక్కరూ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి నరేందర్ రెడ్డి కి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి నోముల రాజేందర్ గౌడ్, రేవెల్లి శ్రీకాంత్, నియోజకవర్గ ఉపాధ్యక్షుడు శ్రీకాంత్, నాయకులు చోటు మియా, తిరుపతి, రాజ్ కుమార్, వంశీలు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుల సమస్యలపై నిరంతరంగా పోరాటం

**బీజేపీ ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ అభ్యర్థి మల్క కొమురయ్య**

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-



ఉపాద్యాయుల సమస్యలపై బీజేపీ నిరంతరం పోరాటం చేస్తుందని, తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం సహకారంతో ఉపాధ్యాయుల హక్కుల కోసం బిజెపి పోరాటం చేస్తుందని బిజెపి ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ అభ్యర్థి మల్క కొమురయ్య తెలిపారు. శనివారం జిల్లా కేంద్రమైన మంచిర్యాల పట్టణంలోని బిజెపి పార్టీ జిల్లా కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశానికి ఆయన బిజెపి జిల్లా అధ్యక్షులు నగునూరి వెంకటేశ్వర్ గౌడ్, మాజీ జిల్లా అధ్యక్షులు రఘునాథ్ వెరబెల్లి లతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా బిజెపి ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ అభ్యర్థి మల్క కొమురయ్య మాట్లాడుతూ, గతంలో జిఓ నెంబర్ 317 విషయంలో అప్పటి బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ దీక్షలు చేసి, జైలు పాలయ్యారని గుర్తు చేశారు. అప్పటి బిఆర్ఎస్ ప్రభుత్వం బీజేపీ నాయకులు, కార్యకర్తలపై ఎన్ని కేసులు పెట్టిన వెనుక అడుగు వేయకుండా, ఉపాధ్యాయుల పక్షాన పోరాటం చేశామని తెలిపారు. ఉపాధ్యాయిల పక్షాన ఉంటున్న బీజేపీ పార్టీ అభ్యర్థిగా ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేస్తున్నానని, ఉపాధ్యాయుల సమస్యలు మండలిలో గళం వినిపించడానికి ఒక్క అవకాశం ఇచ్చి, మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు పట్టి వెంకటకృష్ణ, దుర్గం అశోక్, ఆకుల అశోక్ వర్ధన్, తుల ఆంజనేయులు, అమిరిశెట్టి రాజ్ కుమార్, రాచర్ల సంతోష్, అక్కల రమేష్, పల్లి రాకేష్, బుద్దారపు రాజమౌళి, దీక్షితులు, రాజబాబు లు పాల్గొన్నారు.

# టీఎన్జీవోస్ ఆధ్వర్యంలో రమా జగదీశ్వర్ వివాహ వార్షికోత్సవ వేడుకలు

**హనుమాన్ మందిర్ లో ప్రత్యేక పూజలు, బాలసదన్ లో కేక్ కటింగ్, పుస్తకాలు, పళ్ళు పంపిణీ**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ





ఎంప్లాయిస్ జేఏసీ రాష్ట్ర చైర్మన్, టీఎన్జీవో రాష్ట్ర అధ్యక్షుడు మారం రమాజగదీశ్వర్ వివాహ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని టీఎన్జీవో జిల్లా సంఘం ఆధ్వర్యంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. టిఎన్జీవోస్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు నాశెట్టి సుమన్ కుమార్, నేతికుంట శేఖర్ సమక్షంలో సారంగాపూర్ లోని హనుమాన్ ఆలయంలో అన్న వదినమ్మల గోత్రనామాదుల పై ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం నగరంలో గల మానవతా సదన్ లో గల 120 పైగా ఉన్న విద్యార్థుల సమక్షంలో ఆ ఆదర్శ దంపతుల వివాహ వార్షికోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించుకొని కేక్ కట్ చేసి విద్యార్థులకు పుస్తకాలు, పండ్లను పంపిణీ చేసి ఆదర్శ దంపతులకు వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీఎన్జీవో జిల్లా సహాధ్యక్షుడు చిట్టి నారాయణ రెడ్డి, కేంద్ర కార్యదర్శి పోల శ్రీనివాస్, మాజీ జిల్లా కోశాధికారి గంధం వెంకటేశ్వర్లు, టీఎన్జీవో నిజామాబాద్ అర్బన్, రూరల్ యూనిట్ అధ్యక్షుడు జాకీర్ హుస్సేన్, జ్ఞానేశ్వర్ రెడ్డి, జిల్లా సంయుక్త కార్యదర్శి జాఫర్ హుస్సేన్, జిల్లా కార్యవర్గ సభ్యులు సునీల్, టీఎన్జీవో ముఖ్య సలహాదారులు వనమాల సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# విజయ్ హై స్కూల్ లో ట్విన్స్ డే సెలబ్రేషన్స్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని ముబారక్ నగర్ లో గల విజయ్ హై స్కూల్ లో ట్విన్స్ డే సెలబ్రేషన్స్ ఘనంగా నిర్వహించారు. ఫిబ్రవరి 22న అంతర్జాతీయ కవలల దినోత్సవం పురస్కరించుకొని పాఠశాల యాజమాన్యం ఆధ్వర్యంలో ఈ వేడుకలను వైభవంగా జరిపారు. ఇందులో భాగంగా శిశు తరగతి నుంచి పదవ తరగతి వరకు చదువుతున్న 25 జంట కవలలతో చక్కటి ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా వారికి అంతర్జాతీయ కవలల దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అంతేకాకుండా కవల పిల్లలను పెంచి పోషించడంలో ఆ తల్లిలోని ఆనందం ఆవేదనను మాటలు, పాటలు, నృత్య రూపంలో వివరిస్తూ విద్యార్థులు అలరించారు. అయితే ఒకే వేదికపై 25 జంట కవలలు ఉండటం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ సందర్భంగా విజయ్ హై స్కూల్ వ్యవస్థాపకురాలు డాక్టర్ అమృతలత కవల పిల్లలందరినీ అభినందించి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ వి ప్రభాదేవి అకాడమిక్ డైరెక్టర్ టి. వసంత, అడ్మినిస్ట్రేటివ్ డైరెక్టర్ పి. సుజాత సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.



# ఎడపల్లిలో బైక్ చోరీ...

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి



ఎడపల్లి మండల కేంద్రంలో శనివారం ఉదయం గుర్తు తెలియని వ్యక్తులు ఓ బైక్ ను ఎత్తుకెళ్లారు. వివరాలిలా ఉన్నాయి...గ్రామానికి చెందిన దువ్వ ప్రదీప్ అనే వ్యక్తికి చెందిన ఏపీ25 ఏడి 5440 నెంబరు గల హీరోహొండా ఫ్యాషన్ ప్లస్ ఓల్డ్ మోడల్ బైక్ ను ఇంటి దగ్గర చెట్టు వద్ద పార్క్ చేసి ఉంచాడు. ఈక్రమంలో శనివారం ఉదయం 11గంటల సమయంలో గుర్తు తెలియని వ్యక్తులు ఆ బైక్ ను దొంగిలించుకొని వెళ్ళారు. కాసేపటికి ఇంటి బయటకి వచ్చి చూడగా బైక్ లేకపోవడంతో ఆందోళన చెందిన దువ్వ ప్రదీప్ స్థానికులకు సమాచారం అందించారు. అలాగే బాధితుడు ఎడపల్లి పోలీసులకు ఫిర్యాదు చేశాడు.

since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
ఆదివారం,
23-02-2025


# బాగా చదువుకొని ప్రయోజకులుగా ఎదగండి.. సహాయసహకారం అందిస్తా

**కేరళకు చెందిన ఎన్ఆర్ఐ దాత ఆనందవల్లి**

**తొర్లికొండ జడ్.పి.హెచ్.ఎస్ కు రూ.21వేల విలువగల స్టడీ చైర్స్ అందజేత**





టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

పేదరికం అనే భావనను పక్కనపెట్టి బాగా చదువుకొని ప్రయోజకులుగా ఎదగాలని, వారికి అవసరమైన మౌలిక సదుపాయాలను కల్పించేందుకు ఎల్లవేళలా ముందుంటానని కేరళకు చెందిన ఎన్ఆర్ఐ, దాత ఆనందవల్లి అన్నారు. విపి ఉన్నతన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆనందవల్లి ఎన్నారై జడ్పీహెచ్ఎస్ తొర్లికొండ పాఠశాలకు స్టడీ చైర్స్ అందజేశారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తొర్లికొండ పాఠశాలలో జరిగిన ప్రత్యేక కార్యక్రమానికి విపి ఉన్నతన్ ఫౌండేషన్ ఫౌండర్ కేరళకు చెందిన ఆనందవల్లి ఎన్నారై ముఖ్యఅతిథిగా హాజరై పాఠశాల విద్యార్థులకు రూ.21వేల విలువ గల 25 స్టడీ చేర్స్, రైటింగ్ పాడ్స్ ను అందజేశారు. ఈ సందర్భంగా ఆనందవల్లి మాట్లాడుతూ పాఠశాల విద్యార్థులు మేము పేదవారిమని భావించకూడదని, బాగా చదువుకోవాలని, మీ అవసరాలకు సహాయం చేయడానికి మేమున్నాము అని అన్నారు. వచ్చే విద్యా సంవత్సరం పాఠశాలలో గణితశాస్త్ర ల్యాబ్ కి అవసరమైన పరికరాలని అందజేస్తామన్నారు. ప్రతి సంవత్సరం క్రీడా దుస్తులు అందజేస్తామన్నారు. అదేవిధంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, మండల విద్యాధికారి, తొర్లికొండ గ్రామ స్పెషల్ ఆఫీసర్ ఎం. శ్రీనివాస్ మాట్లాడుతూ ఆనందవల్లి తమ పాఠశాలకు వచ్చి విద్యార్థులకు ఆనందాన్ని పంచారన్నారు. ఆగస్టు నెలలో 45 వేల రూపాయల విలువగల స్పోర్ట్స్ డ్రెస్ లను విద్యార్థులకు అందజేయడంతో పాటు ఇప్పుడు రూ.21వేల విలువగల 25 స్టడీ చేర్స్ ని మా పాఠశాలకు అందజేయడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. భవిష్యత్తులో తనకు తోచిన సహాయాన్ని అందించడానికి సిద్ధంగా ఉన్నానని తెలుపడంపట్ల పాఠశాల విద్యార్థులు ఆనందాన్ని వ్యక్తం చేశారన్నారు.విద్యార్థులను దాతల సహాయ సహకారాలతో అన్ని రంగాల్లో తీర్చిదిద్దామన్నారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ గంగా జమున, జిల్లా పి ఆర్ టి యు అసోసియేట్ అధ్యక్షులు గంటా అశోక్, మండల పిఆర్టియు అధ్యక్షులు గోపి, ప్రధాన కార్యదర్శి రవిన్, ఉపాధ్యాయులు సాయిలు, రామకృష్ణ, డాక్టర్ నరసింహారావు, సునీత, కృష్ణ, మాలతి, మర్కంటి గంగా మోహన్, పల్లె గంగాధర్, స్వప్న, నర్సారెడ్డి, గౌతమి, ఓఎస్ శేఖర్ పాల్గొన్నారు.

## ముమ్మరంగా ఎంఎల్సి ఎన్నికల ప్రచారం



టైమ్స్ ఆఫ్ వార్త - మాక్లూర్

మాక్లూర్ మండలములో శనివారం జరిగింది. మాక్లూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుల ఆధ్వర్యంలో ఆర్మూర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పొద్దుటూరి వినయ్ కుమార్ రెడ్డి ఆదేనుసారం,మాక్లూర్ మండలగ్రామాలలో కాంగ్రెస్ బలపరస్తున్న ఎం ఎల్ సి పట్టభద్రుల అభ్యర్టికి ఓటు వేసి గెలిపించాలని ముమ్మర ప్రచారం చేశారు. కార్యక్రమంలో ఈయనతో పాటు మాక్లూర్ ప్రధామిక వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షులు బూరోళ్ల అశోక్,మండల కాంగ్రెస్ యువజన అధ్యక్షులు, నాయకులు సంపత్ రావు, ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థుల గెలుపు ఖాయం

**నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గుప్త**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



రానున్న ఈ ఎమ్మెల్సీ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ అభ్యర్థుల గెలుపు ఖాయమని నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గుప్తా ధీమా వ్యక్తం చేశారు. ఉమ్మడి నిజామాబాదు, కరీంనగర్, ఆదిలాబాద్, మెదక్ పట్టభద్రుల, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా నిజామాబాద్ నగరంలోని మిర్చీకాంపౌండ్ లో గల అర్బన్ ఎమ్మెల్యే కార్యాలయంలో ఏర్పాటు చేసిన గ్రాడ్యుయేట్, టీచర్ ఓటర్ల సమావేశానికి కేంద్ర మంత్రి, బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు గంగపురం కిషన్ రెడ్డి, అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ, అసెంబ్లీ సభ పక్ష నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా అర్బన్ ఎమ్మెల్యే మాట్లాడుతు కాంగ్రెస్ ప్రభుత్వం నిరుద్యోగులకు, ఉపాధ్యాయులకు ఇచ్చిన హామీలు నెరవేర్చిన తరువాతే ఓట్లు అడగాలని అన్నారు. నిరుద్యోగులను, ఉపాధ్యాయులను మోసం చేసి ఏ మొఖం పెట్టుకొని ఈ రోజు ఓట్లు అడగటానికి వస్తున్నారో సమాధానం చెప్పాలన్నారు. గ్యారంటీలు, డిక్లరేషన్లు, హామీల పేరుతో తెలంగాణ సమాజాన్ని మోసం చేసి ఊసరవెల్లిల రంగులు మారుస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి గ్రాడ్యుయేటర్లు బుద్ధి చెప్పడం ఖాయం అన్నారు. రేవంత్ బిజెపికి సవాల్ విసిరేటప్పుడు ఆత్మపరిశీలన చేసుకోవాలన్నారు. కేంద్రప్రభుత్వం తెలంగాణ అభివృద్ధికి కట్టుబడి ఉందని అన్నారు. కాకతీయ మేఘ టెక్స్ టైల్ పార్క్, రామగుండము ఎరువుల ఫ్యాక్టరీ, సమ్మక్క సరళమ్మ యూనివర్సిటీ, ఇందూర్ జిల్లాకు పసుపు బోర్డుతో పాటు మొన్న జరిగిన కేంద్ర బడ్జెట్ లో కూడా అన్ని రాష్ట్రాలతో సమానంగా కేంద్రం నిధులు కేటాయించడం జరిగిందన్నారు. రేవంత్ విసిరిన సవాల్ కు బిజెపి నాయకులం సిద్ధంగా ఉన్నాం అని తెలియజేసారు. కేంద్ర ప్రభుత్వం చేసిన అభివృద్ధితో పాటు కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక చేసిన అవినీతి చిట్టా కూడా విప్పడానికి సిద్దంగా ఉన్నామన్నారు. నిరుద్యోగుల పక్షాన, టీచర్ల పక్షాన గోంతెత్తే సత్తా బిజెపికె ఉందని, మేధావులు, విద్యావంతులు, డిగ్రీ పూర్తి చేసిన యువత ఆలోచన చేసి ప్రశ్నించే గొంతుకలైన పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి అంజిరెడ్డిని, టీచర్ ఎమ్మెల్సి అభ్యర్థి మల్క కొమురయ్యకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా నాయకులు, మండల అధ్యక్షులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు భద్రత నియమాలు పాటించండి

**నిజామాబాద్ ట్రాఫిక్ ఏసిపి టి. నారాయణ**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ





రోడ్డు భద్రత నియమాలను తూచా తప్పక పాటించాలని నిజామాబాద్ ట్రాఫిక్ ఏసిపి టీ. నారాయణ సూచించారు. స్థానిక ఎస్ ఎస్ ఆర్ డిగ్రీ కళాశాలలో డిగ్రీ కళాశాల విద్యార్థులకు రోటరీ క్లబ్ ఆఫ్ నిజామాబాద్ ఎన్ఎస్ఎస్ యూనిట్ సంయుక్త ఆధ్వర్యంలో రోడ్డు భద్రత, నియమాలు పై అవగాహన సదస్సును ఏర్పాటు చేసినట్లు ఇంచార్జ్ అధ్యక్షుడు రామకృష్ణ తెలిపారు. ఈ కార్యక్రమానికి నిజామాబాద్ ట్రాఫిక్ ఏసిపి టి. నారాయణ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని సరైన అవగాహన పెంచుకొని తమను తాము రక్షిస్తూ ఇతరులను కూడా హాని కలుగజేయకుండా ఉండటమే నియమావళిలో ఒక భాగమని, ప్రతి వాహనదారుడు కచ్చితంగా డ్రైవింగ్ లైసెన్స్ పొంది ఉండాలని సూచించారు. వాహనం నడిపేటప్పుడు ట్రాఫిక్ సిగ్నల్స్ ఆచితూచి పాటించాలని సీట్ బెల్ట్ హెల్మెట్ సరైన మార్గంలో పయనం వంటి వాటిని కచ్చితంగా నేర్చుకుని ముందుకు సాగాలని, రోడ్డు భద్రత నియమాలు వాహనదారులకు ఉత్తమమైన సాధనాలన్నారు. రోటరీ క్లబ్ సభ్యులు ప్రముఖ దంతా వైద్య నిపుణులు డాక్టర్ కొండ అమర్నాథ్ పిపిటి ప్రజెంటేషన్ ద్వారా వక్తగా హాజరై విద్యార్థులను ఉద్దేశించి చక్కటి ఉదాహరణలు ఇస్తూ విద్యార్థులకు రోడ్డు భద్రతపై సూచనలను చేశారు. ప్రతి నిమిషం ప్రపంచవ్యాప్తంగా చాలా యాక్సిడెంట్లు అవుతున్నాయని, అందులో భారత దేశంలో నిమిషానికి ముగ్గురు చనిపోవడం జరుగుతుందని, ఇలా భద్రత నియమాలు పాటిస్తూ జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ఇంతే కాకుండా పోలీస్ కళాబృందం శ్రీనివాస్, విక్రమ్, రమేష్, సీత ఆధ్వర్యంలో సందేశాత్మకమైన స్కిట్, పాటలు పాడి విద్యార్థులకు చక్కటి అవగాహనను ఏర్పాటు చేశారు. తదనంతరం విద్యార్థులచే రోడ్డు భద్రత నియమాలకు సంబంధించిన ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ ఆఫ్ నిజామాబాద్ కార్యక్రమ కార్యానిర్వహణ అధికారి డాక్టర్ మారయ్య గౌడ్, సభ్యులు గోపాల్ సోని, ఆకుల అశోక్, రాజ్ కుమార్ సుబేదార్ తదితరులతో పాటు కళాశాల సిబ్బంది ఇన్చార్జి శ్యాం, భూమయ్య, స్వప్న విద్యార్థులు పాల్గొన్నారు.

# విద్యను కాషాయీకరణ చేసేందుకే జాతీయ విద్యా విధానం

- కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల విద్యారంగ వ్యతిరేఖ విధానాలపై సమరశీల పోరాటాలు చేస్తాం
- ఏఐపిఎస్యు జాతీయ కార్యదర్శి షఫీ ఉల్లా
- పారంభమైన తెలంగాణ రాష్ట్ర 4వ మహాసభలు

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ






అఖిల భారత ప్రగతిశీల విద్యార్థి సంఘం రాష్ట్ర మహాసభలు నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని న్యూ అంబేద్కర్ భవన్ లో ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా ఆలిండియా కార్యదర్శి షఫీ ఉల్లా మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం విద్యను కాషాయకరణ చేసేందుకే నూతన జాతీయ విద్యా విధానాన్ని తీసుకొస్తుందని అన్నారు. ప్రభుత్వ విద్యా రంగం బలోపేతం అవ్వాలంటే ప్రభుత్వం విద్యారంగానికి కేటాయించాల్సిన బడ్జెట్ పెంచాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వాలు కూడా విద్యార్థులకు సరైన సమయంలో స్కాలర్షిప్ ఫీజు రివర్స్మెంట్ విడుదల చేయ కపోవడం వల్ల విద్యార్థుల డ్రాప్ అవుట్ పెరుగుతున్నాయని అన్నారు. ఈ మహాసభలలో గత కార్యక్రమాలను సమీక్షించుకొని భవిష్యత్తు కార్యక్రమాలను రూపొందించుకోవడం జరుగుతుందన్నారు. శాస్త్రీయ విద్య విధానాన్ని అభివృద్ధి చేసేందుకు విద్యార్థి సంఘం నిరంతరం పోరాటం చేస్తుందని అన్నారు. అదేవిధంగా బిజెపి ప్రభుత్వం తన సిద్ధాంతాన్ని బలవంతంగా రుద్దుతుందని ఆరోపించారు. స్వయం ప్రతిపత్తి కలిగిన విద్యా కేంద్రాలలో కేంద్ర ప్రభుత్వం ఈ విధంగా తన అధిపత్యం చలాయించడం ఆపుకోవాలని అన్నారు. విశ్వ విద్యాలయాలకు బడ్జెట్ కేటాయింపుల్లో కేంద్ర ప్రభుత్వం తన వైఖరిని మార్చుకోవాలని అన్నారు. ప్రజావ్యతిరేక విధానాలు విద్యార్థి వ్యతిరేక విధానాలపై ప్రధానంగా చర్చ జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు బోడ అనిల్, మన్నె కుమార్, ఆర్ఎస్పి పార్టీ రాష్ట్ర నాయకులు యార్ల గడ్డ సాయిబాబా, శివాజీ, ప్రభాకర్, మహిళా రాష్ట్ర కన్వీనర్ విజయలక్ష్మి, రాష్ట్ర నాయకులు సాయి కుమార్, గోపాల్ సింగ్, రాజు, ఆనంద్, పరమేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ ఎమ్మెల్సీ అభ్యర్థులను గెలిపించాలి

- డబుల్ ఇంజన్ సర్కార్ తోనే అభివృద్ధి సాధ్యం...
- అమరు ఆశయాలకు విరుద్ధంగా పాలన సాగుతుంది..
- బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డి..

టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్



నిరుద్యోగ భృతి చెల్లిస్తామని ఇచ్చిన హామీ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి ఇచ్చిన హామీ లను మరిచిపోయిందని కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే మరిచిపోయిందని కేంద్ర మంత్రి,బీజేపీ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డి అన్నారు. శనివారం బోధన్ పట్టణంలో ఉపాధ్యాయుల, పట్టభద్రుల శాసనమండలి ఎన్నికల ప్రచార సభను బీజేపీ జిల్లా అధ్యక్షులు దినేష్ కులాచారి అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డి విచ్చేసి మాట్లాడారు.ఎన్నికలు రాష్ట్ర దశ దిశను నిర్దేశించే ఎన్నికలని అన్నారు.రాష్ట్రంలో ముఖ్యమంత్రిలు మాత్రమే మారారు తప్ప పాలనలో ఎలాంటి మార్పు లేదని విమర్శించారు .కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి వచ్చిన వెంటనే ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కారం కోసం కృషి చేస్తానని,2లక్షల ఉద్యోగాల భర్తీ చేస్తామన్న హామీలను మరచి పోయారని అన్నారు. రాష్ట్రం లో కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు చేసిన అభివృద్ధి శూన్యమన్నారు. మిగులు రాష్ట్రంగా ఉన్న తెలంగాణ ను అప్పుల మయంగా చేసింది కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీ లని మండిపడ్డారు. విద్యార్థులకు 5లక్షల ఫీజు భరోసా కార్డు అందిస్తామని చెప్పిన రేవంత్ రెడ్డి ఇప్పటివరకు ఎందుకు అందించలేదని ప్రశ్నించారు. రూ.4000 లు నిరుద్యోగ భృతి ఏమయిందని అడిగారు. ఉపాధ్యాయులకు మోసం చేసింది కాంగ్రెస్ పార్టీ అని దుయ్యాబట్టారు.అమరుల ఆశయాలకు విరుద్ధంగా పాలన కొనసాగుతుందన్నారు. నరేంద్ర మోడీ నాయకత్వంలో అన్ని రాష్ట్రాలలో బీజేపీ దూసుకెళ్లుతుందన్నారు. డబుల్ ఇంజిన్ సర్కార్ తోనే తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి సాధ్యమన్నారు. ఈ నెల 27న జరిగే ఉపాధ్యాయుల, పట్టభద్రుల శాసనమండలి ఎన్నికలలో బీజేపీ అభ్యర్థులు మల్కయ్య, అంజిరెడ్డి లకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో నిజామాబాద్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గుప్తా, జాతీయ పసుపు బోర్డు చైర్మన్ పల్లె గంగారెడ్డి, మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మేడపాటి ప్రకాష్ రెడ్డి, వడ్డీ మోహన్ రెడ్డి, బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షులు మహేందర్, సీనియర్ నాయకులు నరసింహారెడ్డి, జిల్లా కార్యదర్శి సుధాకర్ చారి, పట్టణ అధ్యక్షులు బాలరాజు ,ఉపాధ్యక్షులు సంతోష్ తదితరులున్నారు.

## నిబంధనలకు విరుద్ధంగా విధులు నిర్వహిస్తున్న ఉద్యోగిని వెంటనే రిలీవ్ చేయాలి

**బి ఎల్ టి యు రాష్ట్ర అధ్యక్షుడు దండి వెంకట్ డిమాండ్**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



మున్సిపల్ కార్పొరేషన్ లో నిబంధనలకు విరుద్ధంగా డిప్యూటేషన్ పై విధులు నిర్వహిస్తున్న వైద్య ఆరోగ్య ఉద్యోగిని వెంటనే రిలీవ్ చేయాలని బిఎల్ టీయూ రాష్ట్ర అధ్యక్షుడు దండి వెంకట్ డిమాండ్ చేశారు. నిజామాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ లో వైద్య ఆరోగ్య శాఖ ఉద్యోగి సల్మాన్ రాజ్ నిబంధనలకు విరుద్ధంగా ఐదు సంవత్సరాలుగా మున్సిపల్ కార్పొరేషన్ లో డిప్యూటేషన్ పై విధులు నిర్వహిస్తున్నారు. ప్రభుత్వ ఉద్యోగి కొన్ని ప్రత్యేక పరిస్థితుల్లో తన మాతృ సంస్థ నుంచి ఇతర సంస్థలోకి డిప్యూటేషన్ పై వెళ్తే రెండు సంవత్సరాల కంటే ఎక్కువ కాలం ఉండకూడదు అనే నిబంధనలో ఉన్నాయన్నారు. రాష్ట్రవ్యాప్తంగా వైద్య ఆరోగ్య శాఖలోని డిప్యూటేషన్ లను రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ సెక్రటరీ రద్దు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది కానీ నిజామాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ వాహనాల డీజిల్ సెక్షన్ లో పనిచేస్తున్న వైద్య ఆరోగ్య శాఖ ఉద్యోగి సల్మాన్ రాజ్ నిబంధనలకు విరుద్ధంగా రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ సెక్రటరీ ఉత్తర్వులను సైతం బేఖాతరు చేస్తూ గత 7 నెలల నుంచి జీతం లేకుండా మున్సిపల్ కార్పొరేషన్ లో పని చేయడంలో ఆంతర్యం ఏమిటని దండి వెంకట్ ప్రశ్నించారు. ఒక ప్రభుత్వ ఉద్యోగి వారం రోజులు జీతం ఆలస్యం అవుతేనే కుటుంబం నడవడం కష్టమవుతున్న అలాంటిది 7 నెలలుగా జీతం లేకుండా ఎలా పనిచేస్తున్నారని దండి వెంకట్ సందేహం వ్యక్తం చేశారు. ఇటీవల కాలంలో మున్సిపల్ కార్పొరేషన్ చెత్త సేకరణ వాహనాలకు డీజిల్ తక్కువగా పోస్తున్నారని, మధ్యలో వాహనాలు ఆగిపోతే డ్రైవర్ లే తమ జేబుల నుంచి డబ్బులు పెట్టాల్సి వస్తుందని డ్రైవర్స్ తో కలిసి యూనియన్ తరుపున కమిషనర్ దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని దండి వెంకట్ తెలిపారు. వెంటనే జిల్లా కలెక్టర్, మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ లు వెంటనే వైద్య ఆరోగ్య శాఖ ఉద్యోగి సల్మాన్ రాజ్ ను రిలీవ్ చేయాలని బహుజన మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ యూనియన్ నిజామాబాద్, కామారెడ్డి ఉమ్మడి జిల్లా అధ్యక్షులు, బిఎల్ టీయూ రాష్ట్ర అధ్యక్షుడు దండి వెంకట్ కోరారు.

## బీసీలకు వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**ఎమ్మెల్సీ అభ్యర్థి మల్కా కొమురయ్యను మొదటి ప్రాధాన్యతగా గెలిపించాలి**

**బీసీటీఏ రాష్ట్ర అధ్యక్షుడు కృష్ణుడు**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ




బీసీలకు అరుదుగా వచ్చిన ప్రాధాన్యత విస్మరించకుండా బీసీ అభ్యర్థిగా ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా పోటీ చేస్తున్న మల్కా కొమురయ్యకు మొదటి ప్రాధాన్యతన ఓటు వేసి గెలిపించుకోవాలని బీసీటీఏ రాష్ట్ర అధ్యక్షుడు కృష్ణుడు ఉపాధ్యాయులను అధ్యాపకులను కోరారు. ఈ సందర్భంగా నిజామాబాద్ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఈ ఎన్నికలు బీసీలకు అత్యంత ప్రాధాన్యమైనవని గుర్తు చేశారు. ఇప్పటివరకు బీసీలకు ప్రాధాన్యతను ఇచ్చిన సందర్భాలు లేవని, ఈ నేపథ్యంలోనే ఉపాధ్యాయ అధ్యాపకులు ఈ విషయంలో ఆలోచించి కొమురయ్యకు ఓటు వేయాలని ఆయన. అన్ని ప్రధాన పార్టీలు ఆధిపత్య కులాలకు మాత్రమే ప్రాధాన్యత ఇస్తున్నాయని, అలా కాకుండా మొదటిసారిగా బీసీలకు వచ్చిన అవకాశాన్ని జారవిడ్చుకోకూడదన్నారు. ఏది ఏమైనాప్పటికీ బీసీ అభ్యర్థి అయిన కొమురయ్యను గెలిపించుకొని ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించుకునేందుకు రావాలని ఆయన కోరారు. ఎన్నికల ప్రచారం చివరి దశలో ఉన్నందున బీసీ, ఎస్సీ, ఎస్టీలు అందరూ ఏకమై బిసి అభ్యర్థి అనే భావంతో గెలిపించుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. కేంద్ర ప్రభుత్వంతో చర్చలు జరిపి సిపిఎస్ రద్దు జరగాలన్న, జీవో 37 అమెండ్మెంట్ జరగాలన్న ఈ విజయంతోనే సాధ్యమవుతుందన్నారు. ఈ ప్రధాన సమస్యల పరిష్కారం కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు మధ్య ఒక సారథి అవసరమని, ఆ సారధి మల్కా కొమరయ్య కావాలని ఆకాంక్షించారు. దీంతో ఉపాధ్యాయ ఉద్యోగులకు పూర్తి న్యాయం జరుగుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సమస్యలన్నీ పరిష్కరించుకునేందుకు మొదటి ప్రాధాన్యతగా మల్కా కొమరయ్యకు ఓటు వేసి గెలిపించుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో టి ఆర్ టి యు రాష్ట్ర అధ్యక్షుడు నగేష్ యాదవ్, ప్రైవేట్ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు బడే సాహెబ్, బి సి టి ఏ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లక్ష్మణ్ గౌడ్, బీసీటీఏ నిజామాబాద్ జిల్లా సీనియర్ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
ఆదివారం,
23-02-2025


# అందరికీ ఇందిరమ్మ ఇండ్లే వైఎస్సార్ లక్ష్యం

- నాడు మహిళ సభ్యురాలు పేరిట లబ్ధిదారుల ఎంపిక
- సర్వేనెంబర్ 107/17,107/18, సర్వేనెంబర్ 25, 56 లలో 68 ఎకరాల ఇందిరమ్మ లేఅవుట్ తయారీ
- ఫేస్ 1, ఫేస్ 2 లో భాగంగా నాడు 1030 మంది లబ్ధిదారుల ఎంపిక పట్టాల పంపిణీ
- హౌసింగ్ కార్పొరేషన్ లిమిటెడ్ బ్యాంకు పట్టాలు కుదువ, రుణాల పంపిణీ
- బస్వాపురం ప్రాజెక్ట్ భూనిర్వాసుల ఆర్ అండ్ ఆర్ బి ఎన్ తిమ్మాపురం వారి కోసం వై ఎస్ ఆర్ ఇండ్లను నేలమట్టం చేసిన భువనగిరి రెవెన్యూ ఆర్ఐ
- లబ్ధిదారుడి పత్రాలను పరిశీలించకనే నాయకుల మడిగలను యధావిధిగా ఉంచి పేదరాలి ఇల్ల భువనగిరి ఆర్డిఓ కూల్చమంటే ఆర్ఐ నేలమట్టం చేస్తాడా?
- నాటి కలెక్టర్ అనితా రామచంద్రన్, పమేలా సత్పతి, మాజీ ఆర్డిఓ భూపాల్ రెడ్డి, తహసిల్దార్ వెంకట్ రెడ్డిలు 100 మంది ఇందిరమ్మ లబ్ధిదారులకు ఇచ్చిన మాట ప్రకారం వంద గజాల పట్టాలు ఎప్పుడు పంచుతారు?
- ముమ్మరంగా ఆర్ అండ్ ఆర్ 300 చదరపు గజాల పట్టాల పంపిణీలో మున్సిపల్ అనుమతి లేకుండా ఇండ్ల నిర్మాణాలు, పట్టాల విక్రయాలు
- చోద్యం చూస్తున్న రెవెన్యూ, మున్సిపల్ అధికారులు











టైమ్స్ ఆఫ్ వార్త - యాదాద్రి

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి గులాబీ రేషన్ కార్డులు ఉన్న బడుగు బలహీన వర్గాల కుటుంబాలకు శాశ్వత ప్రాతిపదికన గృహ నిర్మాణాల కోసం ఇంద్రమ్మ ఇండ్ల నిర్మించేందుకు 2007- 08 సంవత్సరంలో శ్రీకారం చుట్టారు. భువనగిరి మున్సిపలిటి హుస్సేనాబాద్ వార్డు పరిధిలో కలిగివున్న సర్వే నెంబర్ 25, 49,56, 62,98,107,115,131,139,150,161,2009,1029 లలో 408 ఎకరాల ప్రభుత్వ భూములు కలిగి ఉన్నాయి. 2007- 08 లో నాటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి భువనగిరి మున్సిపాలిటీ పరిధిలోని నాటి 14 వ వార్డులో కలిగి ఉన్న 107 సర్వే నెంబర్ లో 68 ఎకరాలలో అందరికీ ఇందిరమ్మ వసతి గృహం పేరిట ఫేస్ 1, ఫేస్ II లో భాగంగా గులాబీ రేషన్ కార్డు కలిగి ఉన్న 1030 మంది లబ్ధిదారులకు ఎంపిక చేసి లేఔట్ సిద్ధం చేశారు. ప్రభుత్వం లబ్ధిదారులకు ఇచ్చిన పట్టాలను తెలంగాణ హౌసింగ్ కార్పొరేషన్ లిమిటెడ్ వారి వద్ద తాకట్టు పెట్టి ప్రతి యూనిట్ కు 43 వేల రుణ సదుపాయాన్ని మంజూరు చేస్తూ విడతల వారీగా అందజేసేందుకు ప్రభుత్వ నిర్ణయించింది. ఈ మేరకు ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారుల చెల్లింపులలో భాగంగా పునాదులు తవ్వినందులకు 1500/- సిమెంట్ బస్తాలకు గాను 7000/- రూఫ్స్థాయి,స్లాబ్ వేయడానికి గాను మొత్తం రూ.43 వేలను చెల్లించేందుకు ఒప్పందం కుదుర్చుకుంది. అందులో భాగంగా ప్రతి లబ్ధిదారులకు వాయిదాల చెల్లింపు పట్టిక తో పాటు పాసు పుస్తకాలను అందజేసింది. ఇల్లు పూర్తయిన తదనంతరం ప్రభుత్వ మంజూరు చేసిన ఇంటి విలువ తోపాటు 11% వడ్డీ కలిపి మొత్తం 68 వేల 900 రూపాయలను 180 వాయిదాలలో చెల్లించేందుకు అగ్రిమెంట్ సంస్థ అగ్రిమెంట్ గతంలో చేసుకున్న విషయం తెలిసిందే. అయితే అప్పట్లో మున్సిపల్ కౌన్సిల్లో మెజారిటీ కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ల ఉండగా,14,26,19,9 వార్డులలో ప్రతిపక్ష కౌన్సిలర్లు ప్రాతినిధ్యం వహించడంతో వారికోసం మరో 100 లబ్ధిదారులను అదనంగా ఎంపిక చేయటం జరిగింది. కొందరు ఎంపికైన లబ్ధిదారులు బేస్మెంట్ లెవెల్, మరికొందరు రూఫ్ లెవెల్ నిర్మాణాలు చేపట్టారు మరికొందరు గృహాలను నిర్మించుకోవడం, తెలంగాణ హౌసింగ్ కార్పొరేషన్ లిమిటెడ్ వారు రుణాలు మంజూరు చేయడంలో జాప్యం చేయడంతో మరి కొన్ని నిర్మాణాలు నిర్మాణ దశలోనే ఆగిపోయాయి. ఇదిలా ఉండగా 2014లో తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు, కెసిఆర్ ప్రభుత్వం కాళేశ్వరం ప్రాజెక్ట్ నిర్మాణం తో యాదాద్రి భువనగిరి జిల్లాలో సాగు,త్రాగు తాగునీటి కోసం బస్వాపురం ప్రాజెక్ట్ నిర్మాణంలో భాగంగా భూములు కోల్పోయిన బి ఎన్ తిమ్మాపురం గ్రామ భూ నిర్వాసితుల గృహ నిర్మాణ కోసం హుస్సేనాబాద్ పరిధిలోని సర్వేనెంబర్ 107 లో సుమారు 162 ఎకరాలలో సెక్టర్ 1, I I, I I I లు గా విభజించి 300 చదరపు గజాల విస్తీర్ణంలో ప్లాట్లు గా ఏర్పాటు చేసారు, లబ్ధిదారులకు లాటరీ ప్రాతిపదికన ప్లాట్లు అలాట్ చేసి పట్టా సర్టిఫికెట్లను భూ నిర్వాసితులకు అందజేశారు. సెక్టర్ I లో ప్లాట్లను చేసేందుకు అధికారులు పూనుకోవడంతో, వై ఎస్ ఆర్ హాయంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కోసం ఏర్పాటుచేసిన 100 లబ్ధిదారుల ప్లాట్లు అడ్డు రావడంతో అప్పటి యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ అనితా రామ చంద్రన్, తదనంతరం వచ్చిన కలెక్టర్ పమేలా సత్పతి అప్పటి ఆర్ డి ఓ భూపాల్ రెడ్డి, తహసిల్దార్ వెంకటరెడ్డి ,వార్డు కౌన్సిలర్ గుండెగల్లా ఎల్లయ్య తోపాటు అప్పటి వార్డ్ కౌన్సిలర్ ప్రజా ప్రతినిధులతో చర్చించి 75 చదరపు గజాల పట్టాలను పంపిణీ చేసి లబ్ధిదారులకు అన్యాయం జరగకుండా 100 గజాల పట్టాలను పంపిణీ చేసేందుకు ఒప్పందం కుదుర్చుకొని, సెక్టర్ 1లో సమగ్ర సర్వే చేసి, లేఔట్ సిద్ధం చేశారు, అంతేగాక హుస్సేనాబాద్ పరిధిలో వివిధ సర్వే నెంబర్లలో కలిగి ఉన్న 408 ఎకరాల భూములను సమగ్రంగా సర్వే చేసి హద్దు రాళ్ళను నిర్ణయించేందుకు రెవెన్యూ, సర్వే అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అంతేగాక సెక్టర్ 1లో నిర్ణయించిన హద్దులను అతిక్రమించి నిర్మించబడ్డ గృహాలను కూల్చకూడదని అప్పట్లో ఇరు కలెక్టర్లు అప్పటి ఆర్ డి ఓ, తహసిల్దార్ కు ఆదేశాలు జారీ చేసిన విషయం తెలిసింది. అయితే బి ఎన్ తిమ్మాపురం భూ నిర్వహస్తులకు ప్రభుత్వం ఆర్ అండ్ ఆర్ లో భాగంగా పంపిణీ చేసిన 300 చదరపు గజాల పట్టాల లబ్ధిదారులు హుస్సేనాబాద్ లోని ప్రతి సర్వే నెంబర్లు కలిగి ఉన్న భూమి తమదే అన్నట్లు వ్యవహరించడంతో 2008లో పథకంలో భాగంగా పొందిన లబ్ధిదారుల పట్టాల భూముల్లో గందరగోల పరిస్థితిలో నెలకొంటున్నాయని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఇదిలా ఉండగా 2008లో ఇందిరమ్మ పథకంలో భాగంగా ఎంపికైన మహిళా లబ్ధిదారు రంప భాగ్య అప్పుచేసి నిర్మించుకున్న ఇంటిని భువనగిరి తహసీల్దార్ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న రెవెన్యూ ఇన్స్పెక్టర్ ఆవిడకు ఎటువంటి నోటీసులు ఇవ్వకుండా జెసిబి తో కూల్చేయడంతో ఆ మహిళ బోధనలు నిన్నంటాయి, ఇండ్లు లేని నిరుపేదలకు వివిధ పథకాల ద్వారా గృహాలను నిర్మించిస్తుంటే నిర్మించుకున్న ఇంటిని రెవెన్యూ అధికారులు కూల్ చేయడమేంటని వాపు అవుతుంది. ఈ విషయంపై సదరు ఆర్ ఐ కి తనను కలిసిన విలేకరులు వివరణ కోరగా, భువనగిరి ఆర్ డి ఓ మౌఖిక ఆదేశాల మేరకే కూల్చివేయడం జరిగిందని సదరు అర్ ఐ నిర్లక్ష్యంగా బాధ్యత రాహిత్యంగా వివరణ ఇచ్చుకోవడం దేనికి సంకేతం అని పాత్రికేయులు ప్రశ్నిస్తున్నారు . రెవెన్యూ యంత్రాంగం వద్ద వై ఎస్ ఆర్ హాయంలో 2008 సంవత్సరంలో ఎంపికైన లబ్ధిదారుల లిస్ట్ తో పాటు లేఔట్ కూడా అందుబాటులో ఉండగా ఈ కూల్చివేతలేంటని ప్రశ్నిస్తున్నారు. సెక్టర్ 1 సర్వే చేస్తున్నప్పుడు కోల్పోయిన ప్లాట్ల లబ్ధిదారులకు గతంలో ఇరు కలెక్టర్లు, రెవెన్యూ అధికారులు ఒప్పందం మేరకు ఆ 100 మంది లబ్ధిదారులకు వంద గజాలు చొప్పున ప్లాట్లు ఎప్పుడు పంపిణీ చేస్తారని లబ్ధిదారులు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు పేదల ఇళ్లను వారి స్థితిగతులను పరిశీలించి ఉన్నత అధికారులకు నివేదికలను సమర్పించాలే తప్ప ధనిక వర్గాల వారు నిర్మించిన ఇళ్లను వదిలేసి నాటి కలెక్టర్ లు విధించిన హద్దు అవతలి భాగంలో ఉన్న ఇంటిని కూల్చడం ఏంటని పలువురు సదరు ఆర్ ఐ ఉన్నవారితో ఒక విధంగా లేని వారికి మరో విధంగా వ్యవహరిస్తే ప్రతికూల పరిస్థితులు ఎదురవుతాయన్న విషయాన్ని మరువరాదని హితవు పలుకుతున్నారు. అంతేగాక కూల్చిన ఇంటి పక్కన నిర్మితమై ఉన్న రెండు ఇండ్లను వదిలేసి పేదరాలి ఇంటిని కూల్చివేయడంలో అంతర్యం ఏంటని ప్రశ్నిస్తున్నారు. సెక్టర్ 1 లేఔట్ లో భాగంగా100 మంది లబ్ధిదారులకు 100 చదరపు గజాల పట్టాలు పంచడం వచ్చారా??

## ఇదివరకు జీవన్ రెడ్డి..
## ఇకనుంచి నరేందర్ రెడ్డిని ఎమ్మెల్సీగా చూడాల్సిందే

### నరేందర్ రెడ్డి గెలుపు కోసం ప్రతి కార్యకర్త అంకితభావంతో పనిచేయాలి

### మాజీమంత్రి బోధన్ ఎమ్మెల్యే ప్రొద్దుటూరు సుదర్శన్ రెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ జిల్లా ప్రతినిధి




కాంగ్రెస్ పార్టీ తరఫున ఇదివరకు జీవన్ రెడ్డి ఎమ్మెల్సీగా కొనసాగిన విషయం తెలిసిందేనని ఆ స్థానంలో తిరిగి ప్రస్తుతం ఎమ్మెల్సీ అభ్యర్థిగా కాంగ్రెస్ పార్టీ తరఫునుంచి పోటీ చేస్తున్న నరేందర్ రెడ్డిని ఎమ్మెల్సీగా చూడాల్సిందేనని మాజీ మంత్రి, బోధన్ ఎమ్మెల్యే ప్రొద్దుటూరు సుదర్శన్ రెడ్డి అన్నారు. కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మాజీ మంత్రి బోధన్ నియోజకవర్గ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి, రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మాజీ మంత్రి, బోధన్ నియోజకవర్గ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ పట్టభద్రుల ఎమ్మెల్సీగా ఇన్ని రోజులు జీవన్ రెడ్డి పట్టభద్రుల గొంతుకై పోరాడటం జరిగిందని, ఇప్పుడు ఆ స్థానంలో పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా కాంగ్రెస్ పార్టీ తరుపున విద్యావంతుడైన ఆల్ఫోర్స్ విద్యాసంస్థల వ్యవస్థాపకుడు నరేందర్ రెడ్డిని నిలబెట్టడం జరిగిందన్నారు. కావున పట్టభద్రులు ఆలోచించి నరేందర్ రెడ్డిని గెలిపించే విధంగా మొదటి ప్రాధాన్యత ఓటు వేసి నరేందర్ రెడ్డి గెలుపు కోసం సహకరించాలని ఆయన అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన కొద్ది రోజుల్లో 55 వేల ఉద్యోగాలు ఇచ్చిందని, రైతు సంక్షేమం కోసం 22వేల కోట్లు వెచించి రుణమాఫీ చేసిందని అన్నారు. మహీంద్రా కంపెనీతో కలిసి స్కిల్ డెవలప్మెంట్ యూనివర్సిటీ ప్రారంభిస్తున్నారన్నారు.

### బిజెపి, బీఆర్ఎస్ కలిసి అబద్ధపు ప్రచారం చేస్తున్నాయి : ఎమ్మెల్యే భూపతిరెడ్డి

ఈ సందర్భంగా రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి మాట్లాడుతూ బీజేపీ, బీఆర్ఎస్ రెండు కలిసి అబద్ధపు ప్రచారాలు చేస్తున్నాయని, అందులో భాగంగానే బిజెపి అభ్యర్థి అంజిరెడ్డి బీజేపీ నాయకులైన బండి సంజయ్, కిషన్ రెడ్డికి 30 కోట్లు ఇచ్చి టికెట్టు కొనుక్కున్నానని కేటీఆర్, హరీష్ రావు మద్దతు పూర్తిగా తనకు ఉందని బిజెపి కార్యకర్తలు ఎవరు పని చేయకపోయినా ఓటుకు 2000 ఇచ్చి ఐనా సరే గెలుస్తానని ఒక సందర్భంలో చెప్పడం జరిగిందన్నారు. ఈ సమావేశంలో జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు, రాష్ట్ర సహకార యూనియన్ లిమిటెడ్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి, నగర కాంగ్రెస్ అధ్యక్షుడు, నూడా చైర్మన్ కేశ వేణు, జిల్లా గ్రంథాలయ చైర్మన్ అంతరెడ్డి రాజారెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు రత్నాకర్, పిసిసి స్పోక్స్ పర్సన్ ఏబీ శ్రీనివాస్, రాష్ట్ర ప్రచార కమిటీ మెంబర్ జావిద్ అక్రమ్, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు విపుల్ గౌడ్, జిల్లా ఎన్ఎస్యుఐ అధ్యక్షుడు వేణు రాజ్, కార్పొరేటర్ రోహిత్, చింటూ, హరీష్, ఇర్ఫాన్, శివ తదితరులు పాల్గొన్నారు.

## ఏఐటీయూసీ పోరాటాల ఫలితంగానే హమాలీలకు కూలి రేట్ల పెంపు

### ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండీ. ఇమ్రాన్ వెల్లడి..



టైమ్స్ ఆఫ్ వార్త - యాదాద్రి

ఏఐటీయూసీ పోరాటాల ఫలితంగానే సివిల్ సప్లయి హమాలీ కార్మికులకు లారీ దిగుమతి కూలి రేట్లు పెరిగాయాని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండీ ఇమ్రాన్ తెలిపారు. శనివారం యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రం లోని ఎంఎల్ఎస్ పాయింట్ గోడౌన్ వద్ద స్టేజ్ వన్ లారీ బియ్యం దిగుమతి కూలి రేట్లను పెంచాలని గత కొంతకాలంగా ఉద్యమాలను నిర్వహించామని ఆయన తెలిపారు. ఈమేరకు స్టేజ్ వన్ కాంట్రాక్టర్ మరియు ఏఐటీయూసీ నాయకులతో జరిపిన చర్చలలో భాగంగా సదర్ కాంట్రాక్టర్ హమాలీల మధ్య సయోధ్య కుదిరిందని తెలిపారు. ఈ సందర్భంగా ఇమ్రాన్ మాట్లాడుతూ ప్రస్తుతం టన్నుకు స్టేజ్ వన్ కాంట్రాక్టర్ చెల్లిస్తున్న రూ.35/- లారీ మామూలును రూ. 40/- కు పెంచడం జరిగిందని, ఈ నూతన రెట్లు జరుపుకున్న ఒప్పందం మేరకు 1 ఫిబ్రవరి 2025 నుండి అమల్లోకి వస్తాయని తెలిపారు, ఈ ఒప్పంద ం మరో రెండు సంవత్సరాల వరకు కొనసాగుతుందని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా హమాలీలు హర్షం వ్యక్తం చేశారు. ఏఐటీయూసీ నాయకులకు కాంట్రాక్టర్ కు ధన్యవాదాలు తెలిపారు. ఏఐటీయూసీ నిరంతరం కార్మికుల హక్కుల సాధనకై పోరాడుతూ వారికీ ఎల్లవేళలా అండగా ఉంటుందని ఇమ్రాన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సివిల్ సప్లయి హమాలి యూనియన్ జిల్లా అధ్యక్షులు పల్లె శ్రీనివాస్, భువనగిరి, చౌటుప్పల్, రామన్నపేట పాయింట్ అధ్యక్షులు గౌరవంతుల శ్రీనివాస్, పాపగళ్ల శంకరయ్య, బండ స్వామి నాయకులు ముడుగుల స్వామి, ముదిగొండ బస్వయ్య, పిన్నం జగన్, మామిండ్ల సత్యనారాయణ, బొజ్జ గణేష్, చంద్రయ్య, పాండరి, కరుణాకర్, వంశీ, కిష్టయ్య, పరశురాములు, రాజు, స్వామి, నర్సింహా, నరేష్, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులంతా స్కౌట్స్ అండ్ గైడ్స్‌లో శిక్షణ పొందాలి

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

విద్యార్థిదశలోనే క్రమశిక్షణ,దేశభక్తి పెంపొందించుకునేందుకు విద్యార్థులంతా స్కౌట్స్ అండ్ గైడ్స్ లో శిక్షణ పొందాలని సింగరేణి ఏరియా పర్సనల్ మేనేజర్, సింగరేణి ఉన్నత పాఠశాల కరస్పాండెంట్ కే శ్యాంసుందర్ సూచించారు. పట్టణంలోని సింగరేణి ఉన్నత పాఠశాలలో శనివారం నిర్వహించిన స్కౌట్స్ అండ్ గైడ్స్ వ్యవస్థాపకుడు బెడ్ న్ పౌవెల్ జయంతి సందర్భంగా ప్రపంచ ఆలోచన దినోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై , బెడ్ న్ పౌవెల్ చిత్రపటానికి పూలమాలవేసి, నివాళులు అర్పించి,సర్వమత సమ్మేళనం ప్రార్థన గీతంతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ స్కౌట్ అండ్ గైడ్ వ్యవస్థాపకుడు బెడ్ న్ పౌవెల్ పుట్టిన రోజు సందర్భంగా ప్రపంచ వ్యాప్తంగా ఫిబ్రవరి 22న ఆలోచన దినోత్సవం జరుపుకుంటారని తెలిపారు. సాహసమే ఊపిరిగా సేవే పరమావధిగా అందరం కలిసి ప్రపంచాన్ని మారుద్దామనే సందేశాన్ని ఆయన ఇచ్చారన్నారు. పిల్లలలో అపార శక్తి ఉందని గ్రహించి,చిన్నప్పటి నుండే వారిలో దేశభక్తి సేవా భావం పెంపొందించగలిగితే మెరుగైన సమాజాన్ని నిర్మించవచ్చునని విశ్వసించి, స్కౌట్ అండ్ గైడ్స్ ని స్థాపించారని తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్,ఏరియా పర్సనల్ మేనేజర్ ఎస్ శ్యామ్ సుందర్,పాఠశాల ప్రధానోపాధ్యాయుడు జె పురుషోత్తం,స్కౌట్ మాస్టర్ శక్తి కుమార్,గైడ్స్ మాస్టర్ కల్పలత,పాఠశాల ఉపాధ్యాయులు జె ప్రసాద్, స్కౌట్స్ అండ్ గైడ్స్ విద్యార్థులు పాల్గొన్నారు.

## నేడే యాదగిరిగుట్టకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాక

### ఆలయంలో దివ్య విమాన స్వర్ణగోపుర మహా కుంభాభిషేక సంప్రోక్షణ మహోత్సవానికి హాజరవుతున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.

టైమ్స్ ఆఫ్ వార్త - యాదాద్రి



యాదాద్రి భువనగిరి జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రం యాదగిరిగుట్ట లక్ష్మీ నరసింహ స్వామి ఆలయంలో ఆదివారం నిర్వహించనున్న దివ్య విమాన స్వర్ణ గోపుర మహాకుంభాభిషేక సంప్రోక్షణ మహోత్సవానికి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హాజరుకానున్నారు. ఈ సందర్భంగా రాచకొండ పోలీస్ కమిషనర్ సుధీర్ బాబు, యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు, రాచకొండ భువనగిరి డిసిపి రాజేష్ చంద్ర ఏర్పాట్లను పర్యవేక్షించారు. ఈ సంప్రోక్షణ మహోత్సవం నేపథ్యంలో ఆలయ సమీపంలో ఏర్పాటు చేసిన భద్రతా ఏర్పాట్లను రాచకొండ కమిషనర్ సుధీర్ బాబు, జిల్లా కలెక్టర్,భువనగిరి డీసీపీలో ఉన్నత అధికారులతో సమీక్షించారు. ఉదయం సంప్రోక్షణ నిర్వహించిన తదనంతరం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, శ్రీ సుదర్శన దివ్య విమాన స్వర్ణ గోపురాన్ని ఆవిష్కరిస్తారని వారు వివరించారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ ఆదివారం నిర్వహించు కార్యక్రమానికి ముఖ్యమంత్రి గారితో పాటు ప్రభుత్వ పెద్దలు, అధికారులు, సామాన్య భక్తులు భారీ సంఖ్యలో హాజరయ్యే అవకాశం ఉండడంతో ఎటు వంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పలు భద్రతా పరమైన జాగ్రత్తలు తీసుకుంటు న్నట్టు తెలిపారు. భారీ సంఖ్యలో వచ్చే వాహనాల పార్కింగు కు తగిన విధంగా ఏర్పాట్లు చేసినట్టు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## నేడే ముఖ్యమంత్రి లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయానికి రాక

### విమాన గోపురం మహా కుంభాభిషేకం

### సంప్రోక్షణ మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న సీఎం

టైమ్స్ ఆఫ్ వార్త - యాదాద్రి



యాదాద్రి భువనగిరి జిల్లాలో కలిగి ఉన్న యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మి నరసింహ స్వామి వారి బంగారు విమాన గోపురం మహా కుంబాభిషేకం, సంప్రోక్షణ మహోత్సవ కార్యక్రమానికి ఆదివారం ముఖ్యఅతిథిగా రానున్న సందర్భంగా ప్రభుత్వ వివిధ శాఖల అధికారులంతా అప్రమత్తంగా ఉంటూ ఏర్పాట్లను పకడ్బందీగా నిర్వహించాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు ఆదేశించారు. శనివారం కలెక్టరేట్లో ని వీడియో కాన్ఫరెన్స్ హాలులో ముఖ్యమంత్రి పర్యటన సం దర్భంగా జిల్లా స్థాయి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. పోలీస్ , రెవెన్యూ శాఖ, జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ దేవాదయ శాఖ,అర్ అండ్ బి , ట్రాన్స్ పోర్ట్, ఎలక్ట్రిసిటీ, ఫైర్, పంచాయితీ, ఎక్సైజ్ , మత్స్య శాఖ, వైద్య శాఖ, మిషన్ భగీరథ, ట్రాన్స్ కో , డిపిఆర్ఓ,సివిల్ సప్లై , వ్యవసాయ శాఖ, ట్రాఫిక్ తదితర శాఖల ఏర్పాట్ల పై సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వివిధ శాఖలు అధికారులు సంపూర్ణ సమన్వయంతో ఏర్పాట్లను పకడ్బందీగా పూర్తి చేయాలన్నారు. భద్రత ఏర్పాట్లు, శాంతి భద్రతలు, పూర్తి స్థాయిలో పోలీస్ బందోబస్తును పెద్ద ఎత్తున ఏర్పాటు చేయాలని పోలీస్ శాఖ అధికారులను, అగ్నిమాపక పరికరాలను , సేవలను అందుబాటులో ఉంచాలని అగ్నిమాపక శాఖను, అవసరమైన వైద్య ఏర్పాట్లు చేయాలని ఆరోగ్య శాఖను, రోడ్ల మరమ్మత్తుల పనులను అర్.అండ్.బి , అధికారులు , శానిటేషన్ పనులను త్వరగా పూర్తి చేయాలని జిల్లా పంచాయితీ శాఖ, ఈ ఏర్పాట్లన్నీ ప్రత్యేక దృష్టి సారించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి, భువనగిరి ఆర్డీఓ కృష్ణ రెడ్డి,సీఈఓ శోభారాణి, , ట్రాఫిక్ ఏసిపి ప్రభాకర్ రెడ్డి,,డిఆర్డిఏ నాగిరెడ్డి, ఏ.ఓ జగన్మోహన్ ప్రసాద్ ,సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

**PRINTED, PUBLISHED & OWNED BY** MANKALA DASU, H.NO, 3-8-289, Road No. 2 SURYODAYA COLONY , LB NAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor MANKALA DASU, RNI NO. **APTEL/2007/22828** CELL: 9705506999

since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
ఆదివారం,
23-02-2025
8

## ప్రజాభిప్రాయ సేకరణకు అన్ని ఏర్పాట్లు చేయాలి



టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

ఏరియాలోని శాంతిఖని భూగర్భ గని పునర్ధ్రుకరణ ప్రాజెక్టుకు సంబంధించి నిర్వహించు ప్రజాభిప్రాయ సేకరణకు అన్ని ఏర్పాట్లు చేయాలని ఏరియా జీఎం జి దేవేందర్ సంబంధిత అధికారులకు సూచించారు. శనివారం ఏరియా జీఎం కార్యాలయంలో ఏరియా జీఎం జి దేవేందర్ అధ్యక్షతన ప్రజాభిప్రాయ సేకరణ గురించి ప్రజా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఏరియాలోని శాంతిఖని భూగర్భ గని పునర్ధ్రుకరణ ప్రాజెక్టుకు సంబంధించి మార్చి 6, 2025న శాంతిఖని గని పాత మైన్ కార్యాలయం సమీపంలో ప్రజాభిప్రాయ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా అధికారులకు తగు సలహాలు సూచనలు అందజేసి, చేపట్టవలసిన పనుల గురించి సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఎస్ఓటు జీఎం విజయ్ ప్రసాద్, ఏరియా సేఫ్టీ అధికారి ఎం రవీందర్, ఏరియా ఇంజనీర్ వెంకటరమణ, శాంతిఖని గ్రూప్ ఏజెంట్ ఖాదీర్, ఐఈడి డీజీఎం రాజన్న, ఏరియా పర్సనల్ ఎస్ శ్యాంసుందర్, ఏరియా పర్యావరణ అధికారి వెంకటరెడ్డి, ఫారెస్ట్ అధికారి రమణారెడ్డి, ఎస్టేట్ అధికారిని స్వప్న, ఏరియా సర్వే అధికారి ఉజ్వల్ బందోపాధ్యాయ, సీనియర్ అధికారులు పాల్గొన్నారు.

## కుప్పకూలిన టన్నెల్

మొదటి పేజీ తరువాయి)..



షిఫ్టులుగా పనులు జరుగుతున్నాయి. మొదటి షిఫ్టు ఉదయం 7 నుంచి సాయంత్రం 3 గంటల వరకు, రెండో షిఫ్టు సాయంత్రం 3 నుంచి రాత్రి ఒంటి గంట వరకు నడుస్తోంది. కాగా, శనివారం ఉదయం మొదటి షిఫ్టులో పనిచేయడానికి మొత్తం 54 మంది టన్నెల్ లోపలికి వెళ్లారు. అయితే 14వ కిలోమీటరు వద్ద టీబీఎం త్వవకం పనులు చేపడుతుండగా నీరు, మట్టి లీకేజీ కారణంగా టన్నెల్‌లో సిగ్మెంట్ బ్లాక్ ఆకస్మికంగా విరిగిపడి ప్రమాదం సంభవించింది. దీంతో ఆకస్మికంగా నీటి వరద రావడంతో పాటు రాళ్లు, రప్పలు మట్టి పడటం ప్రారంభమైంది. కేవలం అరగంట వ్యవధిలో 8 మీటర్ల మేర నీరు చేరడంతో ఒక్కసారిగా కలకలంరేగింది. 124 మీటర్ల దూరం వరకు టన్నెల్‌లో పెచ్చులూడిపడ్డాయి. దీంతో టన్నెల్ బోల్ట్ మెషిన్ వెనుకభాగంలో ఉన్న 46 మంది బయటకు పరుగులు పెట్టి ప్రాణాలను కాపాడుకున్నారు. టీబీఎం ముందు భాగంలో ఉన్న 8 మంది టన్నెల్‌లోనే చిక్కుకుపోయారు.

# రేవంత్ రెడ్డి జుట్టు చంద్రబాబు చేతిలో ఉంది

- చంద్రబాబుకు గురుదక్షిణగా గోదావరి జలాలను సమర్పిస్తున్న రేవంత్ రెడ్డి
- ప్రజా భవన్ లో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో భేటీ తర్వాతే బనకచర్ల ప్రాజెక్టును ప్రకటించిన ఏపీ సీఎం చంద్రబాబు
- అందుకే చంద్రబాబు చెప్పినట్లు రేవంత్ రెడ్డి నడుచుకుంటున్నారు
- నోరుందికదా అని సీఎం రేవంత్ రెడ్డి గంప గయ్యాళిలా ఒర్రుతున్నారు
- తక్షణమే బనకచర్ల ప్రాజెక్టును వ్యతిరేకిస్తూ కేంద్రానికి లేఖ రాయాలి
- ఇచ్చిన హామీ ప్రకారం కాంగ్రెస్ ప్రభుత్వం పసుపుకు మద్దతు ధరను ప్రకటించాలి
- ధర కోసం నిజామాబాద్ జిల్లా కలక్టరేట్ ను దిగ్బందిస్తాం
- పసుపు బోర్డుకు కేంద్రం చట్టబద్ధత కల్పించాలి
- సుప్రీం కోర్టు మొట్టికాయలు వేసినా సీఎం రేవంత్ రెడ్డి తీరు మారలేదు
- సుప్రీం కోర్టు తిట్టిన మొట్టమొదట ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కావడం తెలంగాణ కర్మ
- నిజామాబాద్ లో పసుపు మార్కెట్ యార్డును సందర్శించిన బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ జిల్లా ప్రతినిధి

ఆంధ్ర ప్రదేశ్ సీఎం చంద్రబాబు నాయుడుకు గురుదక్షిణగా కృష్ణా, గోదావరి జలాల్లో తెలంగాణ వాటాను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమర్పిస్తున్నారని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఆగ్రహం వ్యక్తం చేశారు. చంద్రబాబుపై ఉన్న ప్రేమ తెలంగాణ రైతాంగంపై ఎందుకు లేదని రేవంత్ రెడ్డిని ఎమ్మెల్సీ కవిత నిలదీశారు. తెలంగాణ రైతుల కంటే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి చంద్రబాబే ఎక్కువనా అని ప్రశ్నించారు. బ్యాగుల తో దొరికిన రేవంత్ రెడ్డి జుట్టు చంద్రబాబు చేతిలో ఉందని, అందుకే చంద్రబాబు చెప్పినట్లు సీఎం రేవంత్ రెడ్డి నడుచు కుంటున్నారని ధ్వజమెత్తారు. శనివారం నిజామాబాద్ పసుపు మార్కెట్ యార్డును ఎమ్మెల్సీ కవిత సందర్శించారు. అక్కడ పసుపు రైతులతో మాట్లాడి వారి కష్టాలు, సమస్యలు, మార్కెట్ లో ఉన్న ధరల వంటి అంశాలను అడిగి తెలుసుకున్నారు.



అనంతరం ఏర్పాటు చేసిన విలేక సమావేశంలో మాట్లాడారు. ఎమ్మెల్సీ కవిత మాట్లాడుతూ... గతంలో ప్రజా భవన్ లో ఇరు రాష్ట్రాల సీఎంల సమావేశంలో తర్వాత బనకచర్ల ప్రాజెక్టు చేపడుతామని చంద్రబాబు ప్రకటించారని, చంద్రబాబుకు రేవంత్ రెడ్డి బ్రీఫ్ చేసిన తర్వాత ఆయన ప్రకటన చేశారని చెప్పారు. గోదావరి న... నుంచి 200 టీఎంసీలను కృష్ణా, ... బేసిన్ లకు తరలించడానికి ఏపీ ప్ర... ప్రాజెక్టు చేపడుతోందని, మన దగ్గరి ... టీఎంసీల నీటిని ఏపీ ఎత్తుకపోతుంటే మూరపు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చూస్తూ నిలబడ్డారని మండిపడ్డారు. నిజంగా తెలంగాణహితం కోరితే చంద్రబాబు ప్రతిపాదనను వ్యతిరేకిస్తూ కేంద్రానికి ఎందుకు లేఖ రాయడం లేదని, ప్రభుత్వం కోర్టుల్లో ఎందుకు కేసులు వేయడం లేదని సీఎం రేవంత్ రెడ్డిని ప్రశ్నించారు.

ఆనాడు ఏపీ ప్రాజెక్టులు చేపడితే, కాలువలు విస్తరిస్తే కేసీఆర్ వ్యతిరేకిస్తూ కేంద్రానికి లేఖలు రాశారని, కోర్టుల్లో కేసులు వేసి స్టే లు తీసుకొచ్చారని గుర్తు చేశారు. తక్షణమే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేంద్ర ప్రభుత్వానికి లేఖ రాయాలని, అవసరమైతే కోర్టుకు వెళ్లి బనకచర్ల ప్రాజెక్టును ఆపాలని డిమాండ్ చేశారు. నోరుందికదా అని సీఎం రేవంత్ రెడ్డి గంప గయ్యాళిలా ఒర్రుతున్నారని విరుచుకుపడ్డారు. కాగా, పేరుకే గెజిట్ జారీ చేసి కేంద్ర ప్రభుత్వం పసుపు బోర్డు ఏర్పాటు చేసిందని, కానీ చట్టబద్ధత కల్పించలేదని ఎండగట్టారు. దాంతో దాంతో పసుపు ధరలు పడిపోయే పరిస్థితి ఏర్పడిందని, బోర్డుకు చట్టబద్ధత ఉంటే బయటి దేశాల నుంచి వచ్చే నాసిరకం పసుపు దిగుమతులు తగ్గుతాయని, దాని వల్ల స్థానికంగా పసుపుకు మంచి రేటు వస్తుందని వివరించారు. మార్కెట్ యార్డులో వ్యాపారులంతా సిండికేట్ గా మారి పసుపు ... తగ్గిస్తున్నారని, నాలుగైదు రోజులు ...చూసినా పసుపు కొనడం లేదని ...లిపారు. ఒక రకంగా రైతును బ్లాక్ ...మెయిల్ చేస్తున్న పరిస్థితి కనిపిస్తున్నదని, ...ంత మంచి నాణ్యతగల పసుపుకు ...అయినా మంచి ధర ఇవ్వడం లేదని ...ందోళన వ్యక్తం చేశారు. పసుపుకు 12 ...ల కనీస ధర కల్పిస్తామని ఎన్నికల ...యంలో రేవంత్ రెడ్డి, రాహుల్ గాంధీ ... ఇచ్చారని, అంతకు తక్కువ ధర ఉంటే ... డబ్బును బోనస్ రూపంలో ఇస్తామని ... ఇచ్చిందని గుర్తు చేశారు. కానీ ఇప్పుడు కేవలం రూ. 8000 వేలకు మాత్రమే పసుపును కొనుగోలు చేస్తున్నారని, అయినా కూడా ప్రభుత్వం బోనస్ ఊసే ఎత్తడం లేదని విమర్శించారు. తక్షణమే పసుపుకు బోనస్ ప్రకటించాలని డిమాండ్ చేశారు. పసుపు బోర్డుకు చట్టబద్ధతు, కనీస మద్ధతు ధర కోసం కేంద్రంపై పోరాటం కొనసాగుతూనే ఉంటుందని ప్రకటించారు. ధీన స్థితిలో ఉన్న పసుపు రైతులను రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాల్సిందేనని తేల్చిచెప్పారు. వ్యాపారులు రైతులను మోసం చేస్తుంటే రాష్ట్ర ప్రభుత్వం మొద్దు నిద్రపోతుందని ధ్వజమెత్తారు. మార్చి 1లోపు బోనస్ ప్రకటించకపోతే జిల్లా కలెక్టరేట్ ను దిగ్భందిస్తామని హెచ్చరించారు. మరోవైపు, తనపై సీఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలకు ఎమ్మెల్సీ కవితగా ఘాటుగా కౌంటర్ ఇచ్చారు. సుప్రీం కోర్టు మొట్టికాయలు వేసి సీఎం రేవంత్ రెడ్డి తీరు మారలేదని, తనపై మాట్లాడవద్దని సుప్రీం కోర్టు చివాట్లు పెట్టినా రేవంత్ రెడ్డి కామెంట్ చేస్తున్నారని తెలిపారు. సుప్రీం కోర్టు తిట్టిన మొట్టమొదట ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కావడం తెలంగాణ కర్మ అని అన్నారు. తాను ఆయనలా మాట్లాడి తన స్థాయిని తగ్గించదలుచుకోవడం లేదని స్పష్టం చేశారు. నోరుందికదా అని ఎటుపడితే అటు మాట్లాడితే కుదరదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని హెచ్చరించారు.

# కులగణనలో తప్పుంటే చూపించండి


మొదటి పేజీ తరువాయి)..

తెలుస్తుందని సిఎం రేవంత్ సవాల్ విసిరారు. శనివారం 'బిసి కులగణనపై అనుమానాల నివృత్తి'పై హైదరాబాద్‌లోని ప్రజాభవన్‌లో బిసి సంఘాలతో ప్రభుత్వం ఏర్పాటు చేసిన సమావేశంలో ముఖ్యమంత్రి మాట్లాడారు. ఈ సమావేశంలో డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క, మంత్రి పొన్నం ప్రభాకర్, పిసిసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్, ఎంపి అనిల్ కుమార్ యాదవ్ సహా బిసి సంఘాల నేతలు హాజరయ్యారు.

కేంద్రమంత్రి బండి సంజయ్ ఎందుకు విమర్శిస్తారు

ఈ సందర్భంగా సిఎం మాట్లాడుతూ గుజరాత్‌లో 70 శాతం ముస్లిం జాతులను బిసిల్లో చేర్చారని, ఈ విషయాన్ని తాము ఎక్కడా ప్రచారం చేసుకోలేదని, 2022లో నరేంద్ర మోడీ స్వయంగా ఈ విషయాన్ని చెప్పారని, తాము ముస్లింలను బిసిల్లో చూపితే కేంద్రమంత్రి బండి సంజయ్ ఎలా విమర్శిస్తారని సిఎం రేవంత్ రెడ్డి ప్రశ్నించారు. మోడీ చేస్తే ఒప్పు, మేం చేస్తే తప్పా..? అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నిలదీశారు. రాష్ట్ర ప్రభుత్వం చేసిన కులగణన నివేదికను ఒక్కసారి కోర్టులో ప్రవేశపెడితే ప్రతి రాష్ట్రంలో ఈ డిమాండ్ వస్తుందన్నారు. కేంద్రంలో ఎంత పెద్ద నాయకుడు ఉన్నా కులగణనకు ఎవరూ ప్రయత్నం చేయలేదని సిఎం తెలిపారు. సోనియాగాంధీ ఆదేశాలతో 2011లో వివరాలు సేకరించారని ముఖ్యమంత్రి గుర్తు చేశారు. కాంగ్రెస్ ఇచ్చిన నివేదికను మోడీ సర్కార్ ఎందుకు బయటపెట్టలేదని సిఎం ప్రశ్నించారు. లెక్కలు తెలిస్తే వాటా అడుగుతారని బయటపెట్టలేదని ఆయన ఎద్దేవా చేశారు.

కెసిఆర్ చెప్పినవన్నీ కాకి లెక్కలే.. గతంలో కెసిఆర్ సమగ్ర కుటుంబ సర్వేచేపట్టి కాకి లెక్కలు చెప్పారని, ఆ సర్వేలో తప్పులున్నాయి కాబట్టే వివరాలు బయటపెట్టలేదని సిఎం రేవంత్ విమర్శించారు. తమ ప్రభుత్వం నిర్వహించిన కులగణన సర్వే పకడ్బందీగా, పారద ర్శకంగా నిర్వహించామని ఆయన చెప్పారు. కులగణనకు ప్రభుత్వంలోని 15 శాఖలకు చెందిన అధికారులను నియమించామన్నారు. ఇంటి యజమాని ఇచ్చిన సమాచారాన్ని మాత్రమే నమోదు చేశామన్నారు. పారదర్శకంగా సర్వే చేస్తే తప్పని విమర్శలు చేస్తున్నారని, తమ లెక్కలు తప్పని చెప్పేవాళ్లు ఎక్కడైనా వెరిఫై చేసుకోవచ్చని ఆయన స్పష్టం చేశారు. కెసిఆర్ బిసిల సంఖ్యకు తక్కువ చూపిస్తే తాము పెంచి చూపించామన్నారు. ఓసిల సంఖ్యను కెసిఆర్ తన సకలజనుల సర్వేలో 21శాతంగా చూపించారని వాస్తవానికి తాము చేపట్టిన సమగ్ర సర్వేలో వారు 17 శాతమే ఉన్నట్లుగా తేలిందని సిఎం అన్నారు. కెసిఆర్ సర్వేలో మైనార్టీలు ఎక్కడ ఉన్నారో చెప్పాలన్నారు. ఇంతకీ కెసిఆర్, కెటిఆర్, హరీశ్‌రావులు ఎందుకు వివరాలు ఇవ్వలేదని సిఎం రేవంత్ ప్రశ్నించారు. కెసిఆర్, కెటిఆర్, హరీశ్ రావులు జనాభా లెక్కల్లోనే లేరని ఆయన తెలిపారు. బిసిల లెక్క ఎంత, కెసిఆర్



సామాజిక వర్గం లెక్కలు ఎంతో తెలుస్తాయనే వారు సర్వేలో పాల్గొనడం లేదని ముఖ్యమంత్రి విమర్శించారు. ప్రభుత్వం చేసిన లెక్క తప్పు అనడం తప్ప కెసిఆర్, హరీశ్ రావు, కిషన్ రెడ్డి, బండి సంజయ్ ఎవరైనా ఒక్క సూచననైనా చేశారా? ఏ తప్పు లేదు కాబట్టే అబద్ధాలు చెబుతున్నారని సిఎం రేవంత్ ఆగ్రహం వ్యక్తం చేశారు.

ఏదీ కూడా రాత్రికిరాత్రి జరిగిపోదు.. రాహుల్ గాంధీ హామీ మేరకు సిఎంగా చిత్తశుద్ధితో పనిచేస్తున్నానని, దేశంలో ఏ సిఎం చేయలేని సాహసానికి పూనుకున్నానని సిఎం రేవంత్ పేర్కొన్నారు. ఏదీ కూడా రాత్రికిరాత్రి జరిగిపోదని, కులగణన ఎన్నో ఏళ్ల పోరాటమని ఆయన అన్నారు. ఎంతో మంది సిఎంలుగా పని చేసినా ఎవరికీ రానీ అవకాశం తనకు వచ్చిందని ముఖ్యమంత్రి తెలిపారు. దేశంలో బిసి రిజర్వేషన్ల గురించి చర్చించాలంటే తెలంగాణ గురించి, రేవంత్ రెడ్డి గురించి చర్చించుకునే పరిస్థితి ఉంటుందన్నారు. ఈ అవకాశాన్ని జారవిడిచుకుంటే చరిత్ర మిమ్మల్ని క్షమించదన్నారు. తాను రాజకీయ అజ్ఞానంతో మాట్లాడటం లేదని ఆయన తెలిపారు.

నాపై రాళ్లు రువ్వే ప్రయత్నం చేస్తున్నారు.. కులగణన విషయంలో కొందరు అతి తెలివితో లేదా వారి గుర్తింపు కోసమో ఈ లెక్కలు తప్పు అనేలా మాట్లాడుతున్నారని సిఎం రేవంత్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. బిసిలకు న్యాయం చేయాలని కులగణన సర్వేను ఏదో రకంగా పట్టాలెక్కించేందుకు తల బద్దలుకొట్టుకుంటుంటే మళ్లీ తనపైనే రాళ్లు రువ్వే ప్రయత్నం చేస్తున్నారని సిఎం మండిపడ్డారు. కులగణన సర్వే చేయని వ్యక్తి ఫాంహౌస్‌లో హాయిగా పడుకున్నారని, ప్రస్తుతం ఆయనే మంచోడు అయ్యారని, బిసిలంటే లెక్కనే చేయని తండ్రి, కొడుకు, అల్లుడు మంచోళ్లు అయ్యారని సిఎం రేవంత్ ఆవేదన వ్యక్తం చేశారు. వాళ్ల సంఘాల మీటింగ్‌లు పెడితే మనోళ్లు వెళ్లి కూర్చుంటున్నారని సిఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. ఇంత కష్టపడి కులగణన సర్వేచేసినా రేవంత్‌రెడ్డిని విలన్‌ను చేస్తున్నారన్నారు.

నన్నే తప్పుబడితే ఎలా? : కులగణన వద్దు అనేవాళ్లు ఎలాగు విలన్లేనని, మీకోసం ప్రయత్నిస్తున్న తనను కూడా తప్పు పడితే నష్టం మీకా నాకా? అని సిఎం రేవంత్‌రెడ్డి ప్రశ్నించారు. మీరు అండగా నిలబడకపోతే ఎలా ఇది ముందుపడుతుందని సిఎం రేవంత్ నిలదీశారు. కులగణన సర్వేను ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత కాంగ్రెస్ బిసి నేతలదేనని ఆయన స్పష్టం చేశారు. అంతా తానే చూసుకుంటానని అనుకోవడం సరికాదని, కులగణన లెక్కలు తప్పు అని విమర్శిస్తున్న వాళ్లకు ఎక్కడికక్కడ సమాధానం చెప్పాలని సిఎం రేవంత్ సూచించారు. బిసి లెక్కలకు చట్టబద్ధత కల్పించడంతో తన బాధ్యత అయిపోతుందని, అక్కడి నుంచి దీనిని ఎలా ముందుకు తీసుకువెళ్తారో మీ ఇష్టమని సిఎం రేవంత్ అన్నారు. బిసి నేతలు కులాల వారీగా సమావేశాలు పెట్టుకోవాలని యూనివర్సిటీల్లో మేధావులతో సెమినార్లు నిర్వహించాలని సిఎం సూచించారు. సామాజికవర్గాల వారీగా సమావేశాలు నిర్వహించి మార్చి 10 లోగా తీర్మానాలు చేయాలన్నారు. మీ ఐకమత్యాన్ని చాటాలని, అప్పుడే మీకు రాజకీయంగా, విద్య ఉద్యోగాల పరంగా ప్రయోజనం ఉంటుందని, బలహీన వర్గాలకు కులగణన నివేదికనే బైబిల్, ఇదే భగవద్గీత, ఇదే ఖురాన్ అని సిఎం రేవంత్ పేర్కొన్నారు.

ప్రభుత్వం ఇచ్చిన ఆస్తిని కాపాడుకోవాల్సిన బాధ్యత బిసిలదే

బిసిల లెక్క తేలితే నష్టపోయే రాజకీయ శక్తులే దీనిని వ్యతిరేకిస్తున్నాయని సిఎం రేవంత్ విమర్శించారు. తప్పుడు లెక్కలు అని ముద్రవేసి బిసిలకు చారిత్రక ద్రోహం చేసే కుట్ర చేస్తున్నారని ఆయన మండిపడ్డారు. ఈ కులగణన బిసిలకు ప్రజా ప్రభుత్వం ఇచ్చిన ఆస్తి అని, ఈ ఆస్తిని కాపాడుకోవాల్సిన బాధ్యత బిసిలదేనని ఆయన స్పష్టం చేశారు. ఇక రాజకీయ ప్రేరేపితానికి లోనైతే బిసిలు శాశ్వతంగా నష్టపోతారని, బిసిలు దీనిని పట్టించుకోకపోతే ఈ లెక్కలు పట్టాలెక్కవని, కుట్రలను ఛేదించకపోతే బిసిలు శాశ్వతంగా నష్టపోతారని సిఎం రేవంత్ తెలిపారు. మంచి చేసిన నన్నే రాళ్లతో కొడదామనుకుంటే నష్టపోయేది బిసిలేనని ఆయన అన్నారు. కులగణనను వ్యతిరేకిస్తున్న వాడిని వదిలేసి బిసి లెక్కలు తేల్చిన తమపై ఆరోపణలు చేస్తే కూర్చున్న కొమ్మను నరుక్కున్నట్టేనని సిఎం రేవంత్ హితవు పలికారు. ఈ లెక్కలకు చట్టబద్ధత కల్పిస్తామని సిఎం రేవంత్ హామీ ఇచ్చారు. బిసిల కోసం తన శక్తి మేరకు సాహసం చేశానని, దీనిని సొంతం చేసుకోవాల్సిన బాధ్యత బిసిలదేనని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.

## బర్డ్‌ఫ్లూ కలకలం

- యాదాద్రి జిల్లా చౌటుప్పల్ మండలం నేలపట్లలో వ్యాధి
- నిర్ధారణ వారం క్రితం చనిపోయిన వెయ్యి కోళ్లు
- పరీక్షల్లో బర్డ్‌ఫ్లూ పాజిటివ్‌గా రావడంతో కోళ్లఫామ్‌కు సీల్



టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

రాష్ట్రంలో తొలి బర్డ్ ఫ్లూ కేసు నమోదైంది. యా దాద్రి భువనగిరి జిల్లా, చౌటుప్పల్ మండలం, నేలపట్లలో వారం క్రితం వెయ్యి కోళ్లు మృతి చెందగా.. తాజాగా బర్డ్ ఫ్లూ పాజిటివ్‌గా నిర్ధారణ అయింది. దీంతో ఆ గ్రామంలో పోలీసులు పటిష్ఠ చర్యలు చేపట్టారు. గ్రామానికి 10 కి.మీ వరకు చికెన్ విక్రయాలపై ఆంక్షలు విధించా రు. చికెన్ తినే విషయంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వివరాల్లోకి వెళ్తే.. వారం రోజుల క్రితం చౌటుప్పల్ మండలం, నేలపట్ల గ్రామంలోని ఓ కోళ్లఫామ్‌లో దాదాపు వెయ్యి కోళ్లు చనిపోయాయి. విషయం తెలుసుకున్న పశుసంవర్ధకశాఖ అధికారులు కోళ్ల శాం పిల్స్‌ను టెస్ట్‌లకు పంపించారు. తాజాగా.. ఆ కోళ్ల మృతిపై రిపోర్టులు వచ్చాయి. ఇందులో బర్డ్ ఫ్లూ పాజిటివ్ అని నిర్ధారణ అయ్యింది. దాంతో రాష్ట్రంలో ఇప్పటి వరకు నమోదైన తొలి కేసు ఇదే కావడంతో అధికారులు అప్రమత్తమయ్యారు. నేలపట్ల గ్రామం లో పోలీస్ పికెట్ ఏర్పాటు చేశారు. గ్రామం నుంచి పది కిలోమీటర్ల పరిధిలో ఎవరూ కోళ్లను విక్రయించటానికి వీలు లేదని స్పష్టంగా ఆదేశాలు జారీ చేశారు.

## ప్రధాని ప్రిన్సిపల్ కార్యదర్శి 2గా శక్తికాంత్ దాస్

న్యూఢిల్లీ : భారతీయ రిజర్వ్ బ్యాంక్ (ఆర్‌బిఐ) మాజీ గవర్నర్ శక్తికాంత దాస్ ప్రధాని నరేంద్ర మోడీకి రెండవ ప్రిన్సిపల్ కార్యదర్శిగా శనివారం నియుక్తుడయ్యారు. గుజరాత్ కేడర్‌కు చెందిన విశ్రాంత ఐఎఎస్ అధికారి పికె మిశ్రా ప్రస్తుతం ప్రధానికి ప్రిన్సిపల్ కార్యదర్శిగా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. ఒక అధికారిక ఉత్తర్వు ప్రకారం, తమిళనాడు కేడర్‌కు చెందిన విశ్రాంత ఐఎఎస్ అధికారి శక్తికాంత దాస్ పదవీకాలం ప్రధాని పదవీ కాలంతో పాటు లేదా తిరిగి ఉత్తర్వులు జారీ చేసేంత వరకు, ఏది ముందైతే అది ముగుస్తుంది. 'ప్రధానికి ప్రిన్సిపల్ కార్యదర్శి2గా ఐఎఎస్ (రిటైర్డ్) శక్తికాంత దాస్ నియామకానికి మంత్రివర్గ నియామకాల కమిటీ ఆమోదించింది. దాస్ బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి పదవీ కాలం సాగుతుంది. ఆయన నియామకం ప్రధాని పదవీ కాలంతో లేదా తిరిగి ఉత్తర్వులు జారీ చేసేంత వరకు, ఏది ముందైతే దానితో ముగుస్తుంది' అని ఆ ఉత్తర్వు తెలియజేసింది. దాస్ 42 ఏళ్లకుపైగా విశిష్ట సేవలు అందించారు. ఆయన ప్రధానంగా ఆర్థిక, పన్నులు, పెట్టుబడి, మౌలిక వసతుల కల్పన రంగాల్లో సేవలు అందించారు. ఆర్‌బిఐ 25వ గవర్నర్ అయిన శక్తికాంత దాస్ భారత్ జి20 షెర్పాగా, 15వ ఆర్థిక సంఘం సభ్యునిగా కూడా వ్యవహరించారు.

**PRINTED, PUBLISHED & OWNED BY** MANKALA DASU, H.NO, 3-8-289, Road No. 2 SURYODAYA COLONY , LB NAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor MANKALA DASU, RNI NO. **APTEL/2007/22828** CELL: 9705506999